



# వార్తాప్రభ


RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 39 | ది. 10-5-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 39 | Date : 10-5-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |



भारत सरकार

सोमनाथ



సోమలింగం నరో దృష్ట్వా సర్వపాపై: ప్రముచ్యతే |
లభతే ఫలం మనోవాంఛితం మృత: స్వర్గ సమాశ్రయేత్ ||


# సోమనాథ్

## 75 ఏళ్ల వారసత్వం

భారతదేశ అమేయ నాగరికతకు సోమనాథ్ దేవాలయం ఒక మహోన్నత చిహ్నం. 1000 ఏళ్ల వినాశకర దాడుల తర్వాత కూడా, సోమనాథ్ నేడు మన ఆత్మగౌరవానికి, సాహసానికి ప్రతీకగా నిలిచింది.

75 ఏళ్ల క్రితం 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ధృడ సంకల్పంతో ఆధునిక సోమనాథ్ నిర్మాణం ప్రారంభమైంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, నేడు ఈ పుణ్యభూమి భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవనానికి వేదికగా నిలుస్తోంది.



**ఈ సువర్ణ ఘట్టాన్ని కనులారా వీక్షించండి**

**ముఖ్య కార్యక్రమాలు**

కలశ యాత్ర | భజన సంధ్య | ఓంకార మంత్ర జపం

సోమనాథ్ పుస్తకంలో మంత్ర లేఖనం | సోమనాథ్ అనుబంధ గాథల పఠనం

**వేదిక: శ్రీ సోమనాథ్ దేవాలయ ప్రాంగణం, ప్రభాస్ పాటన్, తేదీ: 2026, మే 8 నుండి 11 వరకు**

"వినాశనం కంటే సృష్టించడం ఎంతో ఉన్నతమైనదని సోమనాథ్ మనకు నేర్పించే ఒక జాగృతి గీతం"

\- ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ (అధ్యక్షులు, శ్రీ సోమనాథ్ ట్రస్ట్)

జారీ చేసిన వారు : సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

సోమనాథ్ దివ్యత్వం మరియు భవ్యత్వంలో భాగస్వాములు అవ్వండి.
గర్వించదగ్గ చరిత్రలో భాగం కావడానికి QR కోడ్‌ని స్కాన్ చేయండి.

## కాకినాడలో చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం

### ప్రారంభించిన సినీనటి మృణాల్ ఠాకూర్





**కాకినాడ,మే 9 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ చెన్నై షాపింగ్ మాల్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. దీనిని సినీనటి మృణాల్ ఠాకూర్ ప్రారంభించి షాప్ అంతా తిరిగి సందడి చేసింది. 29వ షోరూంను కాకినాడలో ఏర్పాటు చేయడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని యజమానులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. సందర్భంగా మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు విస్తరించిన చెన్నై షాపింగ్ మాల్ వస్త్ర ప్రపంచం నేడు కాకినాడ గుమ్మంలో కొలువు తీరిందన్నారు. పట్టు ఫ్యాన్సీ, రెడీమేడ్ ఒకటేమిటి లక్షల డిజైన్లు ఇప్పుడు సరికొత్త హంగులతో మగువల మనసు దోచే కంచి పట్టు చీరల వరకు అన్ని వెరైటీలు అందుబాటులోకి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కిర్తి పద్మశ్రీ, వనమాడి ఉమా శంకర్, షాపింగ్ మాల్ నిర్వాహకులు ఎం వెంకటరెడ్డి, కృష్ణ రావు , తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు కాగిత



**పెడన,మే 9 (వార్తాప్రభ) :** పెడన మండలం దావోజీపాలెం దేవేంద్ర గ్రామాల్లో పిఏసిఎస్ నూతన భవన నిర్మాణ పనులకు శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం నాడు శంకుస్థాపన చేశారు. దావోజీపాలెం 20 లక్షలు దేవేంద్ర 45.90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మితం కానున్న నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ భవనలను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకొని పని చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేయడం ద్వారా రైతులు సులభంగా రుణాలు పొంది, వ్యవసాయం అభివృద్ధి చెందాలనేది మా ప్రభుత్వ లక్ష్యం.లక్షల రూపాయలతో నిర్మితం కాబోతున్న ఈ భవనలు రైతుల సమస్యలకు పరిష్కారం కల్పించడంతో పాటు సహకార రంగాన్ని మరింత బలపరుస్తుంది" అని తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో భవనాలు నిర్మితమయ్యే విధంగా పాలకవర్గాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటిసి నగేష్ శలపాటి ప్రసాద్ సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ లు కాగిత నాగేశ్వరరావు అంకెం పమిడేశ్వరావు ఇతర సొసైటీ చైర్మన్ లు కొట్టే సురేష్ ఊచా వెంకయ్య ఎరగాని నాగరాజు ఎర్రంశెట్టి దేవేంద్ర ప్రసాద్ ముచర్ల సురేష్ కట్టా నాగరాజు కూటమి నాయకులు నల్లమోతు రఘురామ్ పంద్రాజు లక్ష్మణరావు కాగిత రవి మురాల ఫణి యరగని వీర రాఘవులు ఊచా మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో హనుమజ్జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,మే 9 (వార్తాప్రభ) :** ఈ నెల 12 వైశాఖ మాసం బహుళ దశమి సందర్భంగా హనుమాన్ జంక్షన్ శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో జరిగే హనుమాన్ జయంతి ని పురస్కరించుకుని శనివారం ఉదయం నుండి ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అలాగే భక్తులందరికీ తమలపాకులు అందించి అష్టోత్తర శతనామార్చన గావించారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయ అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు పర్యవేక్షణలో జరిగింది. సుందరకాండ పారాయణం గావించారు. భక్తులచే సింధూరార్చన తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ రోజు జరిగిన కార్యక్రమాన్ని దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని అరుణ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.


## ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 30వ మహాసభలు జయప్రదం చేయాలని పిలుపు



**అమలాపురం,మే 9 (వార్తాప్రభ) :** ఈ నెల 11, 12, 13 తేదీలో జరగబోయే 30వ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు పిలుపునిచ్చారు. 1934 లో పుచ్చలపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా కోనసీమలో కొబ్బరి రైతాంగం గిట్టుబాటు ధర సరి లేక రైతు ఎదుర్కొంటున్నాడని పేర్కొన్నారు. అదేవిధంగా ఆక్వా రైతాంగం అమెరికా దేశం చేసే దుర్మార్గపు విధ్వాంసకాండకు చిన్నా భిన్నం అయిందని,ఓడ రవాణా నిలిచి పోవడం వలన గుడ్లు, అరటి వంటి ఆహార పదార్థాలు నిలువ ఉండిపోవడం వల్ల రైతుకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు. అదేవిధంగా మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం సరికాదని కొత్తగా తీసుకొచ్చిన జి రాంజీ ఉపాధి హామీ పథకం వలన కార్మికులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. అదేవిధంగా గత ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.పలు అంశాలపై 11వ తేదీ నుండి జరగబోయే మహాసభల్లో ప్రజల ముందుకు తీసుకురావడం జరుగుతుంది అని ఈ మహాసభలను అన్ని కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి వి రామన్ స్కూల్ కరస్పాండెంట్ రవణం వేణు గోపాల్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కన్వీనర్ కారెం .వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కన్వీనర్ ఎన్. బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రాల మాజీ సర్పంచి అర్జునరావు హఠాన్మరణం...

- అందరివాడు అర్జునరావు ఇక లేరనటంతో గ్రామంలో విషాద చాయలు



**గుడ్లవల్లేరు,మే 9 (వార్తాప్రభ) :** మండలంలోని చంద్రాల మాజీ సర్పంచి కాలిశెట్టి అర్జునరావు(45) హఠాన్మరణం చెందారు. శనివారం బైక్‌పై గుడివాడ వెళ్తున్న అర్జునరావుకు ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొట్టడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మతి చెందారు. వైఎస్సార్ సీపీ బలపరచి గ్రామ పంచాయితి ఎన్నికల ఫలితాల్లో 2021లో గ్రామ సర్పంచిగా అఖండ విజయం సాధించారాయన. మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)కి అత్యంత సన్నిహితుడిగా ఉండేవారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా...ఆ సమస్యా పరిష్కారానికి కేరాఫ్ అడ్రస్‌గా ఆయన మారారు. గత పంచాయితి ఎన్నికల్లో విజయం సాధించిన ఆయనకు ప్రజల నుంచి వచ్చిన ఆదరాభిమానాలు అర్జునరావు నిర్వహించిన ఊరేగింపులోనే చూడవచ్చు. ప్రజల మనిషిగా...అన్ని వర్గాలకు చెందిన వాడిగా అర్జునరావుకు అందరి మన్ననలను పొందారు. గ్రామాభివద్ధిలో తనదైన ముద్రను వేసి పరిపాలనా దక్షుడిగా విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు పొందారు. ఆదివారం నిర్వహించేందుకు అంతిమ యాత్రకు మాజీ మంత్రి కొడాలి నాని హాజరు కానున్నారు.

## మల్లాడి శివరామ్ నాయకర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



**కాకినాడ,మే 9 (వార్తాప్రభ) :** దాతృత్వానికి ప్రతీకగా నిలిచిన వంశ పారంపర్య ధర్మకర్త, మాజీ చైర్మన్ మల్లాడి శివరామ్ నాయకర్ 5వ వర్ధంతి సందర్భంగా శనివారం ఎం.ఎస్.ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మల్లాడి శివరామ నాయకర్ సంస్థ అభివృద్ధికి విశిష్ట సేవలు అందించిన మహనీయుడు అని కొనియాడారు. విద్యా సేవా కార్యక్రమాల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, సమాజ సేవా దృక్పథం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కానుమోలు గ్రామంలో ఘనంగా మహారాణా ప్రతాప్ సింగ్ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,మే 9 (వార్తాప్రభ) :** కానుమోలు గ్రామం లో రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహారాణా ప్రతాప్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివ శంకర్ హాజరై మహారాణా ప్రతాప్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శివ శంకర్ మాట్లాడుతూ మహారాణా ప్రతాప్ సింగ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, స్వాభిమాన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వియత్నాం యుద్ధంలో గెరిల్లా యుద్ధ వ్యూహాలకు మహారాణా ప్రతాప్ పోరాట స్ఫూర్తి ప్రేరణగా నిలిచిందనే అంశం ప్రజల్లో విస్తృతంగా ప్రచారంలో ఉందని తెలిపారు. మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా మహారాణా ప్రతాప్ చూపిన ధైర్యం, అరణ్య ప్రాంతాలను ఆధారంగా చేసుకుని చేసిన పోరాట పద్ధతులు చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించాయని అన్నారు. దేశ స్వాభిమాన రక్షణ కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు.రాణా వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ మాట్లాడుతూ మహారాణా ప్రతాప్ జీవితం యువతలో దేశభక్తి, సేవాభావం, ధైర్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు, బండి రామాంజనేయులు రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలు, స్ఫూర్తిదాయక ప్రసంగాలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఆర్‌కె అధ్వర్యంలో ఉచిత మజ్జిగ కేంద్రం



**గుడివాడ,మే 9 (వార్తాప్రభ) :** ఎండ తీవ్రత రోజు రోజుకు ఎక్కువగా ఉండడం వల్ల ప్రజల దాహార్తిని తీర్చిందుకు బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె) అధ్వర్యంలో చల్లని మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేశారు. శనివారం స్థానిక బసుస్టాండ్ సమీపంలో ఆర్‌కె వారియర్స్ నేతృతంలో మాచర్ల రామకృష్ణ అధ్వర్యలో మజ్జిగ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్‌కె మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల ప్రజల దాహార్తి తీర్చాలని ఆలోచనతో ఉచిత చల్లని మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. యువత కూడా ఏదో విధంగా సమాజానికి సేవా కార్యక్రమంలో చేయాలని దేశం మనకు ఏమిచ్చింది కాకుండా దేశానికి మనం ఏ విధంగా ఉపయోగపడ్డాము అని ఆలోచనతో ఉండాలని, ప్రతివారు సమాజ స్ఫూర్తితో గుడివాడ పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంక రాంబాబు, గాదె చరణ్, కుంభం అయ్యప్ప, శివ, మరియు ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

## ఈ నెల 11న ఆర్‌టీఐహెచ్- స్టార్టప్ ఎక్స్‌పో

- జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు
- యువ ఆవిష్కర్తల మేధో ప్రదర్శనకు సరైన వేదిక
- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**విజయవాడ,మే 9 (వార్తాప్రభ) :** ఈ నెల 11న జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా విజయవాడ, ఎనికేపాడులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)లో స్టార్టప్ ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలు, వినూత్న ఆలోచనలతో ముందుకు వస్తున్న స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందించేందుకు ఈ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విజయవాడ జోన్ పరిధిలోని అన్ని స్టార్టప్‌లు ఈ ఎక్స్‌పోలో పాల్గొనవచ్చని తెలిపారు. స్టార్టప్‌లకు ప్రత్యేక స్టాళ్లతో వారి ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార నమూనాలను ప్రదర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించే ఉద్దేశంతో ఉత్తమ స్టార్టప్‌లకు నగదు బహుమతులు కూడా అందజేయనున్నట్లు వెల్లడించారు. మొదటి బహుమతి -- రూ. 30,000, ద్వితీయ బహుమతి -- రూ. 20,000, మూడో బహుమతి -- రూ. 15,000 ఉంటుందని పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో ప్రతిభ కనబరుస్తున్న యువత, స్టార్టప్ వ్యవస్థాపకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమం పూర్తి వివరాల కోసం: 9154970454 లో సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## కొంకేపూడిలో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత



**పెడన,మే 9 (వార్తాప్రభ) :** పెడన మండలం కొంకేపూడి ఈదుముడి గ్రామాలలో కాగిత వెంకట్రావు జలధారణ ద్వారా నూతన వాటర్ ప్లాంట్ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం ప్రారంభించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు త్రాగు నీరు అందించాలని దృఢ సంకల్పంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నగేష్ మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి ప్రసాద్ పిఏసిఎస్ అధ్యక్షుడు కట్టా నాగరాజు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు



ఇటీవల బదిలీ అయిన మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్,శ్రీ కాటమరాజు గంగమ్మ దేవస్థానం శ్రేయోభిలాషి శ్రీ పన్దరబోయిన సుబ్బారావు యాదవ్ మేనల్లుడి వివాహ రిసెప్షన్ సందర్భంగా ప్రత్తిపాడు మండలం, తుమ్మలపాలెం గ్రామ వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న జాతీయ బీసీ నాయకులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ మరియు శ్రీ కాటమరాజు దేవస్థాన అధ్యక్షుడు గుమ్మ గంగరాజు యాదవ్ తదితర నాయకులు

**-మార్కాపురం,మే 9 (వార్తాప్రభ) :**

# భరోసా ఇచ్చే గుండె భయపడిన వేళ?



**విస్సన్నపేట,మే 9 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర లక్ష్మీపురం గ్రామంలో సాధారణ పేద కుటుంబంలో జన్మించిన బాలుడు నెలవంక చంద్రుని వలె దినదినాభివృద్ధి చెందుతూ జీవితంలో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి అక్కడ స్థిరపడిన జన్మభూమి అభివృద్ధి కోసం ఆయన ఆలోచనలు నా దేశం నా జన్మభూమి నా రాష్ట్రం నా గ్రామం నావాళ్లు అంటూ తిరిగే ఒక ఎన్నారై యదార్థ జీవిత కథ ఇది. మరిన్ని వివరాలలోకి వెళితే నా తిరువూరు నియోజకవర్గం నా తెలుగు దేశం పార్టీ నా కుటుంబం అని భావించే ప్రవాసాంధ్రుడు వల్లభనేని గిరిబాబు పార్టీ అంటే ఒక రాజకీయ సంస్థ కాదు అది తన కుటుంబం అని పార్టీ జెండా కోసం ఎందరో రక్తం కార్చారు చెమటోడ్చారు జీవితాలను అర్పించారని గత సార్వత్రిక ఎన్నికల్లో తిరువూరు నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కార్యకర్తల ఆరోగ్య రక్షణ ధ్యేయంగా వారిని కాపాడుకునేందుకు ఆర్థిక భరోసాగా బడులు గుడులు చర్చిల నిర్మాణాలకు, ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారికి వైద్య ఖర్చులు, చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఆయన టిడిపి గెలుపుకు నియోజకవర్గంలో ఒక ఊపు తెచ్చారు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని సర్వత్ర తెలిసిందే. నిజం గెలవాలి రా కదిలి రా, మాదిగ దండోరా వంటి పార్టీ కార్యక్రమాల విజయవంతం కోసం అన్ని తానై నిలబడిన విషయం పరిసర ప్రాంత వాసులకు తెలిసిందే. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల సమయంలో వైరి వర్గాల గజకర్ణ గోకర్ణ టక్కు టమార విద్యలకు వారి ఎత్తులకు పై ఎత్తులు వేయగలిగిన అపర రాజకీయ చాణిక్యులు పోల్ మేనేజ్మెంట్ లో అపార అనుభవం కలిగిన స్థానిక పెద్దల సహకారంతో కూటమి ప్రభుత్వ విజయంలో ప్రధాన భూమిక వల్లభనేనిదే అని చెప్పవచ్చు . తిరువూరు నియోజకవర్గంలో ఆనాడు కూటమి పార్టీ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు నామినేషన్ కార్యక్రమం నుంచి ఆయన ఇచ్చిన ఎన్నికల హామీల అమలు ఖర్చుల వరకు తన రెక్కల కష్టాన్ని ఆయన జీవిత సంపాదనను కేవలం పార్టీ పంపిన అభ్యర్థి గెలవాలని దార పోసిన విషయం చంద్రన్నను ముఖ్యమంత్రిగా చూడాలని తెలుగు దేశం పార్టీ తిరిగి నిలబడాలి రాష్ట్రం బాగుపడాలి చంద్రన్న సువర్ణ పాలన చూడాలని అదే తన కలల సాకారం కొరకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టిన వ్యక్తి వేలాది మంది భరోసా కు బ్రాండ్ గా నిలిచిన ఎన్నారై గిరిబాబు నేడు నా మనసు వేదనతో కుంగిపోతుంది అని ఒక కరపత్రాన్ని విడుదల చేయటం అది సోషల్ మీడియాలో హల్చల్ చేయటం టిడిపి ఉలిక్కిపడింది అని చెప్పవచ్చు. ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండవ వారంలోనే హూ ఇస్ గిరి,గిరి ఎవరో నాకు తెలియదు అని వాఖ్యానించిన ఎమ్మెల్యే కొలికపూడి కొద్ది రోజులు క్రితం మీడియాతో మాట్లడుతూ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్నీ వల్లభనేని గిరిబాబు అనే నాకు బాకీ ఉన్నారని కోట్లు ఖర్చు పెట్టనని వ్యాఖ్యానించడం తాను మీడియా సమావేశం పెట్టి గౌరవ ఎంపీకి తనకు మధ్య ఎటువంటి ఆర్థిక లావాదేవీలు లేవని స్పష్టం చేయడంతో పాటు తాను ఖర్చు పెట్టిన ప్రతి రూపాయి కేవలం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మాత్రమే ఖర్చు పెట్టాను శాసనసభ్యులు చెప్పేవి బహిరంగంగా అసత్యాలు మాట్లాడడం తనకు వ్యక్తిగత అవమానం మాత్రమే అని పార్టీ కోసం ప్రాణలు పెట్టిన ప్రతి కార్యకర్త గుండెల్లో కత్తి దించుతునట్లు ఉన్నదని ఆ కరపత్రంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎందుకంటే పార్టీ పెద్దది వ్యక్తులు కాదు కానీ ఇప్పుడు పరిస్థితి హద్దులు దాటాయి అని విసన్నపేట మండలం కలగర గ్రామంలో ధాన్యం సేకరణ అంశంపై ఎమ్మెల్యే చేసిన రాద్ధాంతం ఫక్తు డ్రామా మొత్తం తెలుగుదేశం కుటుంబాన్ని కలిచివేసింది అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం వెళ్లాల్సిన ప్రజా ప్రతినిధి ప్రత్యర్థి పార్టీ వైసీపీ వ్యక్తులను వెంట పెట్టుకుని వెళ్లి మరీ ఒక దళిత మహిళా ఎమ్మార్వో పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అమానుషం అని ఆమె తీవ్ర మనస్తాపానికి గురయ్యారు అది సరిపోదన్నట్టు స్థానిక టీడీపీ నాయకులను అవమానించే విధంగా తీవ్ర అభ్యంతరకర పదజాలం ఉపయోగించడం దొంగలు దళారులతో పోల్చడం ఇవి కేవలం తన వ్యక్తిగత అభ్యంతరాలు కాదని తాను ఎంతో ప్రాణపదంగా ప్రాణానికి ప్రాణంగా అభిమానించే పార్టీ కోసం కష్టపడిన వేలాది మంది కార్యకర్తల ఆత్మగౌరవాన్ని ముక్కలు చేశాయని ప్రజా సమస్యను పరిష్కరించే దిశగా కాకుండా రాజకీయ రాద్ధాంతానికి వేదికగా మార్చడం వల్ల ప్రభుత్వ ప్రతిష్ఠకు అంతులేని నష్టం జరుగుతోంది. అధికార పార్టీ ఎమ్మెల్యే ఒక ప్రతిపక్ష నాయకుడిలా ప్రవర్తిస్తూ ఉద్దేశపూర్వకంగా వివాదాలు సృష్టించడం బాధాకరశీ అవమానకరశీ అత్యంత ప్రమాదకరం అని నేడు తిరువూరు నియోజకవర్గంలో నిజమైన టీడీపీ పార్టీ కార్యకర్తలు అవమానాలతో కుంగిపోతున్నారు. శ్రమ దారపోసిన కార్యకర్తలు అనామకులుగా మిగిలిపోయారని పార్టీ కోసం శ్రమించిన వాళ్ళను నేడు గుర్తు పట్టే స్థితి లేకపోవడం భాధాకరమని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వాళ్లను దళారులుగా ముద్ర వేస్తున్నారు. ఇది ఒక వ్యక్తి సమస్య కాదు ఇది తిరువూరు తెలుగు దేశం పార్టీ ఆత్మగౌరవ సమస్య, క్యాన్సర్ మాదిరి తయారైన జబ్బుకు తక్షణం చికిత్స చేయకపోతే రాబోయే కాలంలో పార్టీ పూర్తిగా నష్టపోతుందని తాను ఎలాంటి పదవి కోరలేదు ఎలాంటి లాభం ఆశించలేదు పార్టీ గెలవాలి అన్న ఒక్క ఆశతో నా జీవిత సంపాదన ఖర్చు పెట్టాను అని పార్టీ కోసమే పనిచేసాను రాబోయే కాలంలో కూడా పార్టీ బలోపేతం కోసం సిద్ధంగా ఉన్నానని పార్టీ కోసం ప్రాణం పెట్టే కార్యకర్తల ఆత్మగౌరవని కాపాడవలసిన బాధ్యత పార్టీ పెద్దలకు ఉన్నదని బహిరంగ లేఖను ఎన్నారై గిరిబాబు విడుదల చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు పల్లా శ్రీనివాస్ తిరువూరు నియోజకవర్గ పరిస్థితులపై దృష్టి సారించాలని పార్టీని వ్యక్తిగత అహంకారానికి బలికాకుండా కాపాడాలని ఆయన లేఖలో విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాలుగా ఏ కార్యక్రమం చేయాలన్నా నేనున్నానని భరోసా ఇచ్చే ఎన్‌ఆర్‌ఐ వల్లభనేని గిరిబాబు బాధతో సోషల్ మీడియాలో విడుదల చేసిన కరపత్రం తీవ్ర సంచలనం సృష్టిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి టీ కప్పులో తుఫాను వంటి రాజకీయ వ్యత్యాసాలు తొలగిపోవాలని తెలుగు తమ్ముళ్లు కోరుకుంటున్నారు.

# ప్రధాని సభకు ప్రజలు భారీగా తరలి రావాలి - దుర్గాప్రసాద్ రావు




**కూకట్ పల్లి, మే 9(వార్తాప్రభ)**భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టి తెలంగాణలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సందర్భంగా 10 న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న మోదీ బహిరంగ సభ కు కూకట్ పల్లి నుండి ప్రజలు భారీ ఎత్తున తరలి రావాలని బి.జె.పి.నాయకులు పిలుపు నిచ్చారు.శనివారం కూకట్ పల్లి బిజెపి పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు దుర్గాప్రసాద్ రావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నుండి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాను అన్నారు.

# 41వ డివిజన్‌లో కంటి పరీక్షలు!!

**ప్రజల ఆరోగ్యానికి సిపిఐ సేవలు**
**వైద్య సేవలు అందించిన డాక్టర్ భవ్య**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 9 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో కార్పొరేటర్ మార్కపురి సూర్య ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కంటి శాస్త్ర నిపుణురాలు డాక్టర్ భవ్య హాజరై ప్రజలకు పరీక్షలు చేసి అవసరమైన వైద్య సూచనలు అందించారు. సుమారు యాభై మంది వరకు ఈ సేవలను వినియోగించుకున్నారు. సిపిఐ జెండా వద్ద నిర్వహించిన ఈ శిబిరానికి హాజరైన ప్రజలకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవ్య కంటి ఆసుపత్రి వైద్య బృందానికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి శిబిరాలను మరింతగా నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని సూర్య హామీ ఇచ్చారు.

# ప్రధాని మోడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

**బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్ పిలుపు**




**శేరిలింగంపల్లి,మే 9 (వార్తాప్రభ):**హాఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో మియాపూర్‌లో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మియాపూర్ ప్రాంతంలోని వాణిజ్య వ్యాపారులు, వైద్యులు, మార్వాడీ సమాజ్ సభ్యులు, స్ట్రీట్ వ్యాపారులు మరియు స్థానిక ప్రజలకు సభ ఆహ్వాన పత్రికలు, వీవీఐపీ ఇన్విటేషన్‌లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కురుమ, హాఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, బీజేపీ నాయకులు రామారావు, బీజేవైఎం నాయకులు వెంకట్, మహేష్ యాదవ్, రాజు సింగ్,రాకేష్, నవీన్, హరీష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలకు ప్రతిభ, స్ఫూర్తి, పౌరుషాన్ని చాటి చెప్పే విధంగా కుస్తీ పోటీలు

**- కుస్తీ పోటీలను ప్రారంభించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**





**శేరిలింగంపల్లి,మే 9 (వార్తాప్రభ):**భారతీయ సాంప్రదాయ కుస్తీ పోటీలు హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.హైదరాబాద్‌లో "కుస్తీ పైల్మన్" అనే బిరుదును అరుదైన గౌరవంగా పరిగణిస్తారని,ఈ క్రీడకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన నగరంలో పోటీలు నిర్వహించడం తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని నిర్వాహకులు పేర్కొన్నారు.మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ పోటీలను తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కుస్తీ పోటీలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్ తరాలకు ప్రతిభ,స్ఫూర్తి,పౌరుషాన్ని చాటిచెప్పే విధంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.అనేకమంది నూతన కుస్తీ యోధులను తయారు చేస్తున్న సంస్థలు,గురువులను సభాపతితో కలిసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రతినిధులు, ప్రముఖులు,కుస్తీ యోధులు పాల్గొన్నారు.

# వన్ ఇంక్లైన్ రోడ్డు సమస్యకు పరిష్కారం!!

- నీరు నిల్వ లేకుండా చర్యలకు అధికారుల హామీ
- చెత్త తొలగింపు పనులు త్వరలో
- ఏఐటియుసి నాయకుల పరిశీలన





**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 9 (వార్తాప్రభ ప్రతినిధి)** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా జిడికె వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా, చెత్త కుప్పలు తొలగించేందుకు ఏఐటియుసి నాయకులు ముందుకు వచ్చారు. శనివారం సి.ఎస్.పి వన్ అధికారులతో కలిసి పరిశీలించిన ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ తగు సూచనలు చేశారు. రోడ్డుపై వెళుతున్న వాహనదారులు, ప్రభావిత ప్రాంతాల ప్రజలు, విధులకు వెళ్ళే కార్మికులు ఇబ్బందులు పడకుండా త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. రోడ్డుపై నీరు నిల్వ ఉండటం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, చెత్త కుప్పలు ఉండటం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారని నాయకులు పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించేందుకు యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రోడ్డు శుభ్రత, నీటి పారుదల, చెత్త తొలగింపు పనులు వేగంగా పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం ఈ చర్యలు అత్యవసరమని వారు పేర్కొన్నారు. రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా, చెత్త తొలగింపు పనులు త్వరగా పూర్తి చేస్తామని అధికారులు యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, సి.ఎస్.పి వన్ డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేష్ ఈ డిమాండ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో స్పెషల్ డ్రైవ్!!

- పోలీసుల వాహన తనిఖీలు
- రూల్స్ పాటించాలని సూచన
- హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరి అని సూచనలు



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 9 (వార్తాప్రభ ప్రతినిధి)** శనివారం గోదావరిఖని 1 టౌన్ పోలీసులు రంగంలోకి దిగారు. ఎస్ఐ రమేష్ నేతృత్వంలో 5 ఇంక్లైన్, రమేష్‌నగర్ ఏరియాల్లో స్పెషల్ వెహికిల్ చెకింగ్ నిర్వహించారు. లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉంచుకోవాలని వాహనదారులకు స్ట్రిక్ట్‌గా చెప్పారు. హెల్మెట్ లేకుండా బైక్, సీటుబెల్ట్ లేకుండా కారు నడిపితే ప్రాణానికే ముప్పు అని గట్టిగా హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్‌లో ఫోన్, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టవిరుద్ధమని తేల్చిచెప్పారు. రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. రోడ్డు భద్రత ఒక్క పోలీసుల పని కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని సూచించారు. ప్రజలందరూ సహకరించి యాక్సిడెంట్ ఫ్రీ గోదావరిఖని కోసం కలిసి రావాలని కోరారు. రూల్స్ పాటిద్దాం, సేఫ్‌గా ఇంటికి చేరుదాం అని తెలిపారు.

# రామగుండం రైల్వే స్టేషన్ జల్లెడ!!

- గంజాయి రవాణాకు చెక్, నేరస్తులపై నిఘా
- పార్సిళ్లు, బోగీల్లో ముమ్మరంగా సోదాలు
- హైదరాబాద్, మహారాష్ట్ర రైళ్లపై ప్రత్యేక ఫోకస్
- రామగుండం సీఐ కృష్ణ కుమార్






**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 9 (వార్తాప్రభ ప్రతినిధి)** శనివారం రామగుండం సీఐ కృష్ణ కుమార్ టీమ్ రైల్వే స్టేషన్‌ను జల్లెడ పట్టింది. యువతను బలి తీసుకుంటున్న గంజాయి, మత్తుపదార్థాల రవాణాను అడ్డుకునేందుకు, నేరస్తుల కదలికలకు చెక్ పెట్టేందుకు ఈ ఆకస్మిక దాడులు చేపట్టినట్లు సీఐ వెల్లడించారు. హైదరాబాద్, మహారాష్ట్ర నుంచి వచ్చే రైళ్ల బోగీలతో పాటు పార్సిల్ సర్వీస్ సెంటర్లు, ప్రయాణికుల బ్యాగులు, అనుమానాస్పద లగేజీని సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అంతేకాకుండా స్టేషన్‌లోని సీసీ కెమెరాల పనితీరు, పరిసర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను కూడా పరిశీలించారు. రైలు మార్గంలో ఇతర ప్రాంతాల నుంచి నేరాలకు పాల్పడే వారు వచ్చే అవకాశం ఉండటంతోనే ఇలా ముందస్తు తనిఖీలు నిర్వహిస్తున్నామని సీఐ కృష్ణ కుమార్ తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతలే తమ ప్రథమ ప్రాధాన్యమని, ఇలాంటి డ్రైవ్‌లు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# పార్టీ విధానాలను... ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నరసింహులు కృషి వెల కట్టలేనిది.

**పార్టీ శ్రేణుల మధ్య నిమ్మల నరసింహులు నూతన గృహప్రవేశం.**
**పాల్గొన్న సీపీఐ రాష్ట్ర నాయకులు వి ఎస్ బోస్, ఉమా మహేష్.**



**జవహర్ నగర్ మే 9: (వార్తా ప్రభ)**సిపిఐ పార్టీ విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిమ్మల నరసింహులు పాత్ర వెలకట్టలేనిదని, ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి జిల్లా ఇన్చార్జి స్థాయి వరకు ఎదిగిన నిమ్మల నరసింహులు నూతన గృహప్రవేశం లోకి ప్రవేశించడం పట్ల పార్టీ శ్రేణులు ముఖ్యంగా గరీబోళ్ళు హర్షం వ్యక్తం చేస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ కి చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిఎస్ బోస్ పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో సిపిఐ నాయకులు నిమ్మల నరసింహులు శనివారం తన నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సిపిఐ నాయకులు వి ఎస్ బోస్ హాజరై మాట్లాడుతూ పార్టీ బలోపితానికి నిమ్మల నరసింహులు చేస్తున్న సేవలు వెలకట్టలేని వని తెలిపారు. అనంతరం శాస్త్రోధికంగా పూజా కార్యక్రమంలో పాల్గొని నిమ్మల నరసింహులు దంపతులకు పుష్పగుచ్చాలు అందజేసి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపితానికి నరసింహులు అందిస్తున్న సేవలు ఈ సందర్భంగా పలువురు నాయకులు కొనియాడారు. ఈ వేడుకలలో పార్టీలోని వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా సిపిఐ శ్రేణులు ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సంఘీభావాన్ని చాటుకున్నారు. జవహర్ నగర్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు సిపిఐ కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జి. దామోదర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటపల్లి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథరావు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కే. రవిచంద్రన్, కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, మూడుచింతలపల్లి మండల కార్యదర్శి టి. రాములు గౌడ్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శిపీ స్వరూప నాయక్, నరేంద్ర చారి, రాజాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ చే "ఇంజినీయం ప్రీ స్కూల్" శుభారంభం



**శేరిలింగంపల్లి,మే 9 (వార్తాప్రభ):** హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంజినీయమ్ ప్రీ స్కూల్‌ను పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో పాఠశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ అసిస్టెంట్ మృతి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**ఎల్లారెడిడ& మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్ నర్సింలు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కామారెడ్డి జిల్లా ఫాక్స్ ఉద్యోగుల యూనియన్ సభ్యులు, నర్సింలు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిల్లా యూనియన్ తరపున రూ.21 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్, మాజీ ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి, సొసైటీ సెక్రటరీ సందీప్ కుమార్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

# విద్యా వారోత్సవాలు మే 11న మొదలు!!

**6వ-9వ తరగతి, టెన్త్ ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ**
**రామగుండం ఎంఈఓ జింక మల్లేష్**

**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 9 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం జడ్పీహెచ్ఎస్ లో వేసవి శిబిరాలు ప్రారంభం కానున్నాయి. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థుల కోసం మే 11 నుండి మే 25 వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అలాగే 10వ తరగతి పరీక్షల్లో విఫలమైన విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరం మే 12 నుండి జూన్ 3 వరకు అదే సమయాల్లో జరుగుతుంది. ఈ శిబిరాలకు పాలకుర్తి, రామగుండం మండలంలోని యుపిఎస్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను నమోదు చేయాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి జింక మల్లేశం ఈ వివరాలను వెల్లడించారు. అంతేకాక ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి మే 17 వరకు విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి, విద్యా ప్రమాణాల పెంపుకు దోహదం చేస్తాయని అధికారులు ప్రకటనలో వివరాలను వెల్లడించారు.

# క్రైస్తవులకు స్మశాన వాటిక స్థలానికి కేటాయించాలి

**ప్రభుత్వానికి మల్కాజ్గిరి క్రిస్టియన్ ఫెల్లో షిప్ వినతి**




**హైదరాబాద్ : మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జంట నగరాలతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదరులకు స్మశానవాటికలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్ని జిల్లాలతోపాటు నియోజకవర్గాలలో క్రైస్తవులకు స్మశాన వాటిక స్థలాలను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు మల్కాజ్గిరి నియోజకవర్గ క్రిస్టియన్ పాస్టర్ ఫెలోషిప్ ప్రతినిధులు చేశారు. శనివారం మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ దయానంద్ నగర్ గిఫ్ట్ చర్చిలో మల్కాజ్గిరి నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాస్టర్ సామ్యూల్ కరణ్ నవీన్ చిత్తయ్ లు మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ అన్ని సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవుల సమాజం కోసం అనేక పథకాలు ప్రారంభించిం దన్నారు. మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలలో అడ్మిషన్లు, ప్రతి సంవత్సరం 100 మంది క్రైస్తవ విద్యార్థులకు 20 లక్షల సీఎంఆర్ ఓవర్సీస్ స్కాలర్షిప్పులు, చర్చిల నిర్మాణం, పునరుద్ధరణ కోసం నిధుల మంజూరు, క్రైస్తవ మహిళలకు ఉచిత కుట్టుమిషన్ లు, క్రిస్మస్ వేడుకలకు నిధుల కేటాయింపు తో పాటు నైపుణ్యం అభివృద్ధి కార్యక్రమాలు జరిపిందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలు నియోజకవర్గాలలో స్మశాన వాటికలు లేక క్రైస్తవులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం రేవంత్ సర్కార్ స్పందించి నియోజకవర్గాల వారీగా పది పది ఎకరాల భూమిని క్రైస్తవుల స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు శామ్యూల్ కరణ్, రెవ డాక్టర్ నవీన్ చితాయ్ ఇ్రాఖీ అధ్యక్షుడు, రెవ్ జాసన్ డేవిడ్, రెవ్ హనోక్, ఆనంద్, సంజీవ్, ప్రవీణ్, శివ శంకర్ రావు, మారుతి ప్రసాద్, పి. ఆర్. ఎల్. కాంత్, ఇవి సుందర్ బాబు తదితరులు ఉన్నారు.

# శిల్పారామం లో ఆకట్టుకున్న "నటరాజ నృత్యాంజలీ" నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి,మే 9 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం "నటరాజ నృత్యాంజలి" నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.చంద్ర కళా నిలయం ఆధ్వర్యంలో శ్రీ సంతోష్ పెరుమాండ్ల శిష్య బృందం పేరిణి ఆంధ్రనాట్యం ప్రదర్శించారు. కుంభ హారతి, పుష్పాంజలి,వినాయక గద్య,పేరిణి పాత్ర ప్రవేశం,గణపతి దేవా కైవారం, శివ కైవారం,సాహిత్య పల్లవి, అలరిపు,పలికే బంగారమాయెన,అదిగో అల్లదిగో, ముద్దుగారే యశోద, దశరథ రామ గోవిందా,నమో నమో నటరాజ,ముత్యాల హారతులు తదితర అంశాలు ప్రేక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో ఆలేరు,జనగాం, స్టేషన్ ఘనపూర్ ప్రాంతాలకు చెందిన సుమారు 110 మంది కళాకారులు పాల్గొన్నారు.గాత్రంలో సంధ్యారాణి,మృదంగంలో వీరాస్వామి,వయోలిన్‌లో ధనుంజయ్,నట్టువాంగంలో సంతోష్ పెరుమాండ్ల సహకారం అందించారు.



# ఎడిటోరియల్

## నరసన్న పేటలో మారుతున్న పాలిటిక్స్... రీజనేంటి...?


ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. వైసిపి వర్సెస్ టిడిపి మధ్య రాజకీయ వ్యూహాలు మారుతున్నాయి. నేతల మధ్య రాజకీయ పరిస్థితులు కూడా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల నాటికి.. ఏ నాయకుడు ప్రజలను తన వైపు తిప్పుకుంటాడు అనే విషయం ఆసక్తిగా మారింది. గత చరిత్రను గమనిస్తే దాదాపు 2004 నుంచి ఇద్దరు నాయకుల మధ్య ఈ నియోజకవర్గంలో రాజకీయాలు కొనసాగుతున్నాయి.టిడిపి తరపున బగ్గు రమణమూర్తి వైసీపీ తరపున ధర్మాన కృష్ణ దాస్ రాజకీయ వ్యూహాలను అమలు చేస్తూ తమదైన శైలిలో దూసుకుపోతున్నారు. 2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ తరపున ధర్మాన కృష్ణ దాస్ ఇక్కడ విజయం సాధించారు. తర్వాత వైయస్ మరణానంతరం జగన్ వైసీపీని పెట్టడంతో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి ధర్మాన కృష్ణ దాస్ ఆయన వెంట నడిచారు. ఈ క్రమంలో 2012లో ఉప ఎన్నికలు జరగడంతో కృష్ణదాస్.. వైసీపీ తరపున విజయం సాధించారు.ఇక ఆ తర్వాత 2014లో మాత్రం ఆయన పరాజయం పాలయ్యారు. ఆ ఎన్నికల్లో బగ్గు రమణమూర్తి విజయం దక్కించుకున్నాడు. 2019 ఎన్నికల నాటికి మరోసారి నియోజకవర్గంలో రాజకీయాలు కృష్ణదాస్‌కు అనుకూలంగా మారాయి. దీంతో ఆయన గెలుపు గుర్రం ఎక్కారు. మళ్లీ 2024 వచ్చేసరికి టిడిపి తరపున బగ్గు రమణమూర్తి పోటీ చేయడం ప్రజలు ఆయనను గెలిపించడం తెలిసిందే. మొత్తంగా సుమారు 20 ఏళ్లుగా ధర్మాన కృష్ణ దాస్ వర్సెస్ టిడిపి మధ్య రాజకీయంగా పోరాటం సాగుతోంది.ఈ క్రమంలో కొందరు నాయకులు మారినప్పటికీ గత 2014 నుంచి బగ్గు రమణమూర్తి వర్సెస్ కృష్ణదాస్ మధ్య గెలుపు దోబూచులాడుతోంది. ఒక ఎన్నికల్లో ఒకరు గెలిస్తే.. మరొక ఎన్నికల్లో మరొకరు విజయం సాధిస్తున్నారు. విడతల వారీగా ఇక్కడ అభ్యర్థులను మారుస్తున్న ప్రజలు వచ్చే ఎన్నికల నాటికి ధర్మాన కృష్ణ దాస్ కు మళ్ళీ పట్టం కడతారా అనేది ఆసక్తిగా మారింది. 2014లో రమణమూర్తి గెలిపించారు. 2019 లో కృష్ణ దాస్ ను ఎన్నుకున్నారు. మళ్ళీ 2024 వచ్చేసరికి రమణమూర్తికి ఇక్కడ ప్రజలు అనుకూలంగా మారారు.ఈ క్రమంలో 2029లో తమ విజయం ఖాయమని కృష్ణ దాస్ వర్గం చెబుతోంది. అయితే, రాజకీయాలు ఎప్పుడు విడతల వారీగా మారుతూ ఉంటాయా.. ప్రజల ఆలోచన విధానాలు కూడా విడతల వారీగా మారుతూ ఉంటాయా అనే విషయం చెప్పలేం. కానీ, వైసీపీలో మాత్రం ఆశలు కనిపిస్తున్నాయి. మరోవైపు కృష్ణ దాస్ కూడా దూకుడుగానే వ్యవహరిస్తున్నారు. అయితే.. వయసు రీత్యా కొంత ఆయన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ పార్టీ తరపున కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.దీంతో నరసన్నపేట రాజకీయాలు ఆసక్తిగా మారాయి. ఇరువురి మధ్య రాజకీయ సవాళ్లు ప్రతి సవాళ్లు కొనసాగుతున్నాయి. నియోజకవర్గంలో పర్యటనలు కూడా అలాగే సాగుతున్నాయి. ఏ చిన్న కార్యక్రమం తలపెట్టిన వైసీపీ తరపున ధర్మాన కృష్ణ దాస్ కచ్చితంగా పాల్గొంటున్నారు. ఇక టిడిపి తరపున కూడా ప్రతి నెల ఒకటో తారీఖున ఇచ్చే పింఛన్ల కార్యక్రమంలో రమణమూర్తి హాజరవుతున్నారు. ఇలా ఎవరికివారు పోటాపోటీగా వ్యవహరిస్తుండడం విశేషం. మరి 2029లో విజయం ఎవరిని వివరిస్తుందనేది చూడాలి.

## కిడ్నాపర్లపై రౌడీ షీట్ - డిఎస్పి నర్సింగప్ప



**ధర్మవరం మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ధర్మవరం పట్టణంలో ఈనెల 8వ తేదీన భూ వివాదంలో కిడ్నాప్ అయిన ముసుగు నారాయణ కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు శనివారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఇన్చార్జ్ డీఎస్పీ నర్సింగప్ప మాట్లాడుతూ, భూ వివాదంలో కిడ్నాప్ చేసిన నిందితులపై రౌడీషీట్ తెరిచినట్లు తెలిపారు.

## ఇలా చేస్తే మంచిదే



చిరునవ్వులు చిందిస్తే
వదనానికి బహు అందము
ప్రేమగా పలకరిస్తే
హృదయానికి ఆనందము
ప్రోత్సాహమందిస్తే
అభివృద్ధికి సోపానము
ఉపకారం చేసేస్తే
మదినిండా ఉపశమనము
మనసులను నియంత్రిస్తే
అవుతారు విశ్వ విజేతలు
పిల్లలను చక్కదిద్దితే
బాగుపడుతాయి బ్రతుకులు
అందిస్తే జ్ఞానమే
జీవితాల్లో విజయమే
అహర్నిశలు శ్రమిస్తే
భవిత అగును కుందనమే
చేయాలి మందహాసము
రావాలి నవ వసంతము
తేవాలి జీవితాల్లో
అంతులేని ఉజ్జీవము
ప్రెంచాలి ఉత్తేజము
నింపాలి ఉల్లాసము
అందరి వదనాల్లో
పొందాలి చిద్విలాసము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# కొండ ప్రాంతాల ప్రజలకు అండగా ఉంటాం

**● విజయవాడ కొండ ప్రాంతాల ప్రజలకు ఎంపీ చిన్ని శుభవార్త ● ఎమ్మెల్యే ఎంపీస్ మీట్లో జీవో నెంబర్ 30 పై సీఎం కీలక ప్రకటన ● మూడు నెలల్లో కొండ పోరంబోకు ప్రాంతాల్లో స్థలాలు రెగ్యులరైజేషన్ పై జిల్లా యంత్రాంగానికి కీలక ఆదేశాలు ● సీఎంతో జరిగిన మీటింగ్ వివరాలు తెలిపిన ఎంపీ కేశినేని చిన్ని**



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ గురునానక్ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ కేశినేని చిన్ని కీలక ప్రకటన చేశారు. కొద్ది రోజుల కిందట జరిగిన ఎమ్మెల్యే ఎంపీస్ మీట్లో జీవో నెంబర్ 30 పై జరిగిన కీలక విషయాలను తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ ముందుగా విజయవాడ నగర వాసులు శుభవార్త తెలియజేశారు.కొద్ది రోజుల కిందట జరిగిన ఎమ్మెల్యే ఎంపీ ల సమావేశంలో జీవో నెంబర్ 30 ద్వారా 150 గజాల స్థలాన్ని రెగ్యులర్ చేయమని సీఎంను కోరినట్లు తెలిపారు. దీనికి సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తూ వెంటనే అధికారులకు సూచనలు చేయడం జరిగింది.మూడు నెలల్లోని కొండ ప్రాంతాల పోరంబోకు ప్రభుత్వ స్థలాలు లో నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.కొండ ప్రాంతాల్లో నివసించే వారు విజయవాడలో ఎక్కువగా తూర్పు నియోజకవర్గం పశ్చిమ నియోజకవర్గాల్లో ఎక్కువగా ఉన్నారని అలాంటి వారికి ఇది నిజంగా ఒక గొప్ప శుభవార్త అని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని ఇది చేతల ప్రభుత్వమని మరొకసారి నిరూపణ అయిందని ఎంపీ అన్నారు.ఎన్నో ఏళ్లుగా కొండ ప్రాంతాల్లో ఉన్న వారిని ఓటు బ్యాంకు గానే చూసిన పార్టీలు ఉన్నాయి కానీ వారిని ఆదుకున్నది మాత్రం కేవలం కూటమి ప్రభుత్వమేనని ఇది ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాల్సిన విషయం అని ఎంపీ అన్నారు. త్వరలోనే 30 వేల మంది చిరకాల కోరిక సొంత ఇంటి కలను నెరవేర్చబోతున్నందుకు ఆనందంగా ఉందని తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

# విద్యార్థుల మనసు తెలుసుకోండి







**విజయవాడ పశ్చిమ, మే 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థుల ఆలోచనా విధానం, ప్రవర్తనా మార్పులను అర్థం చేసుకోవడంలో అధ్యాపకుల పాత్ర అత్యంత ముఖ్యమని అధ్యాపక శిక్షణా నిపుణులు సౌమ్యజిత్ చౌదరి అన్నారు. కెబిఎన్ కళాశాల ఐక్యుఎసి విభాగం, ఇన్ స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్, ఎం.హెచ్.ఆర్.డి ఇన్నోవేషన్ సెల్ సంయుక్త నిర్వహణలో శనివారం 'స్టూడెంట్ సైకాలజీ' అంశపై కళాశాల అధ్యాపకుల వృత్తినైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్యవక్తగా పాల్గొన్న చౌదరి మాట్లాడుతూ విద్యార్థుల పట్ల సహానుభూతి, సానుకూల ప్రోత్సాహం, మానసిక మద్దతు అవసరాన్ని గుర్తించి తగిన తోడ్పాటు అందించటం అవసరమన్నారు. యుక్తవయసులో ఉన్న విద్యార్థుల ప్రవర్తన, భావోద్వేగ మేధస్సు, ఒత్తిడి నిర్వహణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, తరగతి గది నిర్వహణ, విద్యార్థుల భాగస్వామ్యం, సమర్థవంతమైన మెంటరింగ్ పద్ధతులపై ఉదాహరణ పూర్వకంగా వివరణ ఇచ్చారు. అభ్యసన నైపుణ్యాల రూపకల్పన నిపుణురాలు లావణ్యరావు మాట్లాడుతూ చర్చలు, ఇంటరాక్టివ్ కార్యకలాపాలు, వాస్తవ జీవిత ఉదాహరణల ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులతో మెరుగైన సంబంధాలు ఏర్పరచుకోవడానికి అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. ఐక్యుఎసి కోఆర్డినేటర్, కార్యక్రమ సమన్వయకర్త షమీమ్ మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థుల మానసిక స్థితిగతులపై మరింతగా అవగాహన పెంచుకుని సమగ్ర విద్యార్థి అభివృద్ధికి దోహదపడాలన్నారు. ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక విద్యా వాతావరణంలో విద్యార్థుల మానసిక, భావోద్వేగ అవసరాలను అధ్యాపకులు మరింత సమర్థంగా అర్థం చేసుకునేలా చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్ అతిథులను సత్కరించారు. నగరంలోని వివిధ కళాశాలలు, పాఠశాలల నుంచి అధ్యాపకులు హాజరయ్యారు.

# కొబ్బరి ఆధారిత రంగ కార్మికులు "సురక్ష బీమా" పథకాన్ని వినియోగించుకోవాలి

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం: మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొబ్బరి ఆధారిత పరిశ్రమలు, అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న "సురక్ష బీమా పథకం" ఎంతో ప్రయోజనకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. కొబ్బరి చెట్లు ఎక్కే కార్మికులు, కొబ్బరి తోటల్లో పనిచేసే కూలీలు, కొబ్బరి పీచు, టెంకాయ, ఫైబర్ ఆధారిత యూనిట్లలో పనిచేసే వారు ఈ పథకాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాటి, కొబ్బరి చెట్లపైకి ఎక్కే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అలాంటి సందర్భాల్లో కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. అసంఘటిత రంగ కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ బీమా పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.40 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల అసంఘటిత రంగ కార్మికులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. చేతి వృత్తులు చేసేవారు, చిన్న వ్యాపారులు, నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, కొబ్బరి ఆధారిత రంగాల్లో పనిచేసే కార్మికులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చన్నారు.ఈ పథకం కింద ప్రమాద మరణం సంభవించినపుడు రూ.7 లక్షల వరకు బీమా సౌకర్యం అందించబడుతుందని, సహజ మరణం జరిగినా ఆర్థిక సహాయం లభిస్తుందని మంత్రి వివరించారు. నెలకు సుమారు రూ.950 ప్రీమియంగా ఉండగా, ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వాటా భరిస్తాయని, కార్మికుడు కేవలం 43 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. కార్మికుల కుటుంబాలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని, అర్హత కలిగిన వారు వెంటనే నమోదు చేసుకొని ప్రయోజనాలు పొందాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఒక ప్రకటనలో కోరారు. స్థానిక కార్మిక శాఖ కార్యాలయాలను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

# రాష్ట్రంలో నేర నియంత్రణలో కృష్ణాజిల్లా పోలీసుల ప్రతిభ.



**మచిలీపట్నం మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళలపై నేరాల నియంత్రణ, శారీరక దాడుల నేరాల నియంత్రణ లో రాష్ట్రంలోనే నెంబర్-1 స్థానంలో నిలిపిన కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం. సమగ్ర నేర నియంత్రణలో రాష్ట్రవ్యాప్తంగా 4వ స్థానంలో నిలిచిన జిల్లా పోలీస్ శాఖను జిల్లా ఎస్పీ ని ప్రత్యేకంగా అభినందించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు.రాష్ట్రవ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా భద్రత అంశాల్లో కృష్ణాజిల్లా పోలీస్ శాఖ మరోసారి తన ప్రత్యేక ప్రతిభను చాటుకుంది. శనివారం అన్ని జిల్లా ఎస్పీలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 7 వ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో కృష్ణాజిల్లా పోలీస్ శాఖ సమగ్ర నేరాల తగ్గింపులో రాష్ట్రంలోనే 4వ స్థానాన్ని సాధించగా, మహిళలపై జరిగే నేరాల తగ్గింపులో మరియు శారీరక దాడులకు సంబంధించిన నేరాల నియంత్రణలో రాష్ట్రంలోనే నెంబర్-1 స్థానంలో నిలిచి విశేష గుర్తింపు పొందింది. కృష్ణాజిల్లా పోలీస్ శాఖ యొక్క పనితీరును వారు చేసిన కృషిని గుర్చి రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పోలీస్ శాఖను, జిల్లా ఎస్పీ ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎస్పీ ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా తీసుకుని, నేరాల నివారణకు ముందస్తు చర్యలు, నిరంతర పర్యవేక్షణ, సమర్థవంతమైన బీట్ వ్యవస్థ, మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి అంశాల వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. మహిళలపై నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు, అవగాహన కార్యక్రమాలు, శక్తి టీం పర్యవేక్షణ, వేగవంతమైన స్పందన విధానం సమర్థవంతంగా అమలు చేయడం వల్ల మహిళలకు మరింత భద్రతా వాతావరణం కల్పించగలిగామని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే శారీరక దాడులు, గొడవలు, ఇతర బాడిలీ ఆఫెన్సెస్ తగ్గించడంలో పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం విశేష ఫలితాలను ఇచ్చిందన్నారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని, ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. ప్రజల సహకారం, అప్రమత్తత, పోలీస్ శాఖపై నమ్మకం కూడా ఈ విజయాలకు ప్రధాన కారణమని , భవిష్యత్తులో కూడా నేరరహిత సమాజ నిర్మాణానికి కృష్ణాజిల్లా పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేస్తారని తెలిపారు.

# మద్యం ప్రియులారా తస్మాత్ జాగ్రత్త. ...

**మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇక జైలుకే**

**మద్యం సేవించి వాహనాలు నడిపిన 6 మంది వ్యక్తులకు జైలు శిక్ష విధించిన న్యాయస్థానం**

**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వారి అదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి.శ్రీమతి షిరీన్ బేగం పర్యవేక్షణలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.నగరంలోని 2వ,3వ, 4వ మరియు 6వ ట్రాఫిక్ పోలీసు వారి వారి పరిధిలోని వాహన తనిఖీలలో పట్టుబడిన 71 మంది మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత న్యాయస్థానాల నందు ప్రవేశపెట్టగా నిందితులకు న్యాయమూర్తి జైలు శిక్ష మరియు జరిమానా విధించడం జరిగింది.6 మంది వ్యక్తులకు ఒకొక్కరికి రెండు రోజులు చొప్పున జైలు శిక్షా.65 మందికి రూ.6,50,000/- జరిమాన విధించడం జరిగింది..ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు తెలియజేస్తున్నారు.

## మరణించిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డులకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే.ఈ సందర్భంగా హోంగార్డ్ (హెచ్.జి. నెం 812) జె.రమేష్(46 ) విజయవాడ నగర హోంగార్డు యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో సమస్యతో ది.13.3.2026 తేదీన మరణించారు. మరణించిన హోంగార్డు జె.రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 5 లక్షల నగదు చెక్కును శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు చేతులమీదుగా హోంగార్డ్ జె.రమేష్ పెద్ద అన్నయ జె. ఆంజనేయ ప్రసాద్ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ తోపాటు హోంగార్డు ఆర్.ఐ. కె.సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం.



**మచిలీపట్నం మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం వాసవి క్లబ్,వాసవి క్లబ్ వనిత,వాసవి క్లబ్ కపుల్స్ మూడు క్లబ్స్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సిద్ధ సూర్య ప్రకాశ రావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ మాజేటి హరి ప్రసాద్ ఆదేశానుసారం మచిలీపట్నంలో గల వాసవి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే వృద్ధాశ్రమంలో మంచినీటి కుండను వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ సర్వీసెస్ యెండూరి సురేష్,ఐ పీ సీ వేముల శిరీష,ఆర్ సి అన్నం అశోక్, క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ తమ్మన అనురాధ,వాసవి క్లబ్ సెక్రటరీ జయవరపు ప్రసాద్,వనిత క్లబ్ ప్రెసిడెంట్ రేకపల్లి షామిలి,వృద్ధాశ్రమం ప్రెసిడెంట్ శేఖర్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## బ్యారేజ్ ను పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఈఈ ఆనంద్ బాబు



**సంగం మే 09 (వార్తా ప్రభ ప్రతినిధి)** సంగం పెన్నా బ్యారేజిని ఇరిగేషన్ శాఖ ఈఈ ఆనంద బాబు సందర్శించారు.ఈ సందర్భంగా బ్యారేజి వద్ద నీటి మట్టాన్ని పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పరిధిలోని అన్ని కాలువలను సందర్శిస్తూ పరిస్థితులను సమీక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఐఏబీ తీర్మానం ప్రకారం ఈ నెల 4వ తేదీన సోమశిల ప్రాజెక్టు నుంచి కనిగిరి రిజర్వాయర్ కి 4 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు.రైతులు నీటిని అవసరానికి అనుగుణంగా పొదుపుగా వినియోగించుకోవాలని ఈఈ ఆనంద బాబు సూచించారు.ఈ కార్యక్రమం లో డీఈ పెంచలయ్య, ఏఈ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఉర్దూ కు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబు

**రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుక్ షిబ్లీ కొండపల్లిలో ఆవో ఉర్దూ సిఖో కార్యక్రమంలో పాల్గొన్న ఫారుక్ షిబ్లీ, జంపాల సీతారామయ్య, చెన్నుబోయిన చిట్టిబాబు**

**ఇబ్రహీంపట్నం, మే 09(వార్తా ప్రభ ప్రతినిధి):**ఉర్దూ భాషకు అత్యంత ప్రాధాన్యం కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు దక్కుతుందని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుక్ షిబ్లీ. శనివారం నాడు కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానలో రాష్ట్ర అహలె సున్నతుల్ జమాత్ ఆధ్వర్యంలో ఆవో ఉర్దూ సిఖో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫారుక్ షిబ్లీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉర్దూ లెర్నింగ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఫారుక్ షిబ్లీ మాట్లాడుతూ భాషకు మతంతో సంబంధం లేదని, రాష్ట్ర ద్వితీయ భాష అయిన ఉర్దూను ప్రాచుర్యంలోకి తీసుకురావాలన్న సంకల్పంతో ఆవో ఉర్దూ సిఖో కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించి అందరికీ పుస్తకాలను అందజేస్తామని తెలిపారు. ఆవో ఉర్దూ సిఖో నినాదంతో రాష్ట్రంలో అందరికీ, ముఖ్యంగా విద్యార్థులకు, పుస్తకాన్ని ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఉర్దూ భాషకు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చెల్లుతుందని. ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి ఉర్దూ ఉపాధ్యాయులను నియమించాలని తెలిపారు. అహలే సున్నతుల్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబా మాట్లాడుతూ ఉర్దూ ప్రాధాన్యం కల్పించేలా ప్రభుత్వం, ఉర్దూ అకాడమీ



చైర్మన్ చైర్మెన్ ఫారుక్ షిబ్లీ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి అప్సర్, కో ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఉమామహేశ్వరం, స్థానిక నాయకులు భయ్యా రాము, కొత్తపల్లి ప్రకాష్, కుమ్మరి శీను, ముస్లిం మత పెద్దలు అప్సర్ జమా, అర్షదుల్ ఖాద్రి, ముఫ్తీ హమీద్ రజా, ఇంతిఖాబ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి బారులు తీరిన భక్తజనం...





**గుడ్లవల్లేరు: మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం తండోపతండాలుగా భక్తజనం బారులు తీరారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

## పాఠశాలల్లో ఉర్దూ ఎస్ఏ పోస్టులు మంజూరు చేయాలి

**ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుక్ షిబ్లీ కు పిఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇర్ఫాన్ పాషా వినతి పత్రం**

**ఇబ్రహీంపట్నం,మే 09(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీ విద్యార్థులు అధికంగా చదువుతున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉర్దూ ప్రథమ భాష బోధన కు ప్రత్యేకంగా ఉర్దూ ఎస్ఏ పోస్టులను మంజూరు చేయాలని ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుక్ షిబ్లీ కు పిఆర్టీయూ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు, కాచవరం పాఠశాల ఉర్దూ ఉపాధ్యాయులు మహమ్మద్ ఇర్ఫాన్ పాషా విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు కాలనీలోని హజరత్ షాబుఖారి ప్రాంగణంలో రాష్ట్ర అహలే సున్నతుల్ జమాత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవో ఉర్దూ సీఖే -- రండి ఉర్దూ నేర్చుకుందాం వేసవి శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇర్ఫాన్ పాషా మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ జనాబ్ మహమ్మద్ ఫారుక్ షబ్లీ సారథ్యంలో నిర్వహిస్తున్న "ఆవో ఉర్దూ సీఖే" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ భాష అభివృద్ధికి ఎంతో దోహదపడుతోందని తెలిపారు. ముఖ్యంగా ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ఉర్దూ భాషను సరళమైన పద్ధతిలో నేర్పిస్తూ, భాష పట్ల ఆసక్తిని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండటం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉర్దూ భాషకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోందని, ఉర్దూను రెండవ అధికార భాషగా గుర్తిస్తూ ప్రభుత్వం



తీసుకుంటున్న చర్యలు మైనార్టీ వర్గాల్లో నూతన ఆశలు కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉర్దూ ప్రథమ భాషగా అభ్యసించిన విద్యార్థులు, 6వ తరగతి నుండి ఉన్నత పాఠశాల స్థాయిలో ఉర్దూ ప్రథమ భాష అందుబాటులో లేక మాతృభాషకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ముస్లిం మైనార్టీ విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాలల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉర్దూ ప్రథమ భాష బోధించేందుకు ఉర్దూ ఎస్ఏ పోస్టులను మంజూరు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అహలే సున్నతుల్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబా కు విజ్ఞప్తి చేశారు.

## శ్రవణా నక్షత్రం సందర్భంగా వైభవోపేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కళ్యాణం



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కి అభిషేకాలు కళ్యాణం నిర్వహించామని శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, సహాయ అర్చకులు చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ తెలిపారు, శనివారం మిల్క్ ప్రాజెక్ట్ భీమన వారి పేటలో వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో వారు మాట్లాడుతూ శ్రవణా నక్షత్రం సందర్భంగా



స్వామివారికి ప్రాత:కాలంలో ఉదయం ఏడు గంటల నుండి స్వామి వార్లకు పంచామృత అభిషేకం, కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు, అనంతరం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, దాత జాగు బాబురావు, శ్రీమతి లక్ష్మి, దంపతులచే మధ్యాహ్నం సమయంలో స్వామివారి కళ్యాణ అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో నిర్వహించారు,

## రాగం దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి తనయుల అన్నదాన కార్యక్రమం



**శేరిలింగంపల్లి,మే 9 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్‌లో మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్‌పర్సన్ రాగం సుజాత యాదవ్,శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారి తనయులు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుద్ యాదవ్,రాగం అభిషేక్ యాదవ్ ఆధ్వర్యంలో మియాపూర్‌లోని వివేకానంద సేవా సంఘం వృద్ధుల మరియు అనాథ పేద బాలికల ఆశ్రమంలో కేక్ కట్ చేసి




అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులు,బాలికలు రాగం దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ రాగం సుజాత, నాగేందర్ యాదవ్ దంపతులు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. వారి పిల్లలు తల్లిదండ్రుల పేరును నిలబెడుతూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, మహేందర్ సింగ్, కిరణ్ యాదవ్,రాజు, భరత్ గౌడ్,రేవంత్, సలీం, వినయ్, రఘు, హరీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల12 నుంచి 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు

**ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాద్ రాష్ట్రంలో భూముల ధరలను సవరించాలని, కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంతో రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి గారు అధికారులను ఆదేశించారు. అధిక రద్దీ ఉన్న చంపాపేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్‌బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ ఆర్.ఓ, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు పని వేళలను ఈ నెల 12వ తేదీ నుంచి పొడిగిస్తున్నట్లు వెల్లడించారు.

## ఈనెల 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు



**హైదరాబాద్, మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 99 రోజుల ప్రజా పాలన్ ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యా శాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణపై సంబంధిత ఉన్నతాధికారులతో కలసి జిల్లా కలెక్టర్లతో నేడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ ఈ నెల 11 న ఎల్ బి స్టేడియం లో నిర్వహించనున్న విద్యావారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు బారి సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు చొరవతీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు . విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను , రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా , కళాశాల విద్యా శాఖ కమీషనర్ దేవసేన, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ , పౌర సరఫరాల శాఖ కమీషనర్ స్టీఫెన్ రవీంద్రతదితరులు పాల్గొన్నారు.



## అస్సాం యువతి - బందరు యువకుడికి పెళ్లి..



**మచిలీపట్నం మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రేమకు ప్రాంతాలు, భాషలు అడ్డుకావని మరోసారి నిరూపితమైంది. అస్సాం రాష్ట్రానికి చెందిన యువతి, మచిలీపట్నం (బందరు)కు చెందిన యువకుడు ప్రేమలో పడి పెద్దల సమక్షంలో ఒక్కటయ్యారు. వీరి వివాహం శనివారం పట్టణంలోని డవ్ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. వివరాల్లోకి వెళితే, ఉద్యోగరీత్యా పరిచయమైన ఈ ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడి, అది క్రమంగా ప్రేమగా మారింది. ఒకరి సంస్కృతి, మరొకరి కుటుంబ విలువలను గౌరవించుకుంటూ తమ ప్రేమను ముందుకు తీసుకెళ్లిన ఈ జంట, చివరకు వివాహ బంధంతో కొత్త జీవితాన్ని ప్రారంభించారు. అస్సాం నుంచి వచ్చిన వధువు కుటుంబ సభ్యులు, బందరు వరుడు బంధువులు కలిసి సంప్రదాయబద్ధంగా వివాహ వేడుకను నిర్వహించారు. భిన్న ప్రాంతాలకు చెందిన ఈ జంట వివాహం వేడుకకు హాజరైన వారిని ఆకట్టుకుంది. వివాహానికి వచ్చిన అతిథులు నూతన దంపతులను ఆశీర్వదిస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## జన గణన అవగాహన కార్యక్రమం "వాక్ థన్" కు విశేష స్పందన



**శేరిలింగంపల్లి,మే 9 (వార్తాప్రభ):**జనగణన కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన ప్రాముఖ్యతపై పౌరులు,వాకర్లకు అవగాహన కల్పించేందుకు కొకపేట,నార్సింగి సర్కిల్-45 పరిధిలో శుక్రవారం వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్,ఉప కమిషనర్ కృష్ణమోహన్ తదితర అధికారులు పాల్గొని స్థానిక నివాసితులతో మమేకమయ్యారు. స్వీయ గణన వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ జనగణన ప్రక్రియలో ప్రజల చురుకైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇంటి వద్ద నుంచే మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా వివరాలు నమోదు చేసే సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. స్వీయ గణన ద్వారా సమయం ఆదా కావడంతో పాటు ఖచ్చితమైన సమాచారం నమోదు అవుతుందని పేర్కొన్నారు. సరైన జనగణన డేటా సంక్షేమ పథకాలు,మౌలిక సదుపాయాల ప్రణాళికకు ఉపయోగపడుతుందని వివరించారు. జనగణన ప్రక్రియకు ప్రజలందరూ సహకరించాలని, స్వీయ గణన సదుపాయాన్ని వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

## తెలంగాణ గవర్నర్ రూ.4 లక్షల చెక్కును అందించిన హీరో కృష్ణసాయి

**రెడ్ క్రాస్ సొసైటీకి మద్దతుగా విరాళం అభినందించిన గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా**



**హైదరాబాద్: మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టాలీవుడ్ హీరో కృష్ణసాయి తన సేవా కార్యక్రమాలతో మరోసారి ప్రశంసలు అందుకున్నారు. తన ఆధ్వర్యంలో నడుస్తున్న 'కృష్ణసాయి ఇంటర్నేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్' ద్వారా సమాజ సేవలో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాలకు మద్దతుగా తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాకు రూ.4 లక్షల చెక్కును విరాళంగా అందించారు. హైదరాబాద్‌లోని లోక్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో యువతకు ఆదర్శంగా నిలుస్తూ సేవాభావంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణసాయిని గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు అంశాలపై వీరిద్దరు చర్చించుకున్నారు. కృష్ణసాయి తన ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, వైద్య సహాయం, అవసరార్థులకు నిత్యావసరాల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా చైతన్యం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తూ యువతలో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని గవర్నర్ ప్రశంసించారు. ఇక సినిమాల విషయానికి వస్తే, కృష్ణసాయి ప్రస్తుతం పలు అప్‌కమింగ్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కృష్ణసాయి ముఖ్య పాత్రలో నటించిన 'పోలీస్ కంప్లైంట్' త్వరలో విడుదల కానుంది. ఒకవైపు సినీ రంగంలో తన ప్రతిభను చాటుకుంటూనే, మరోవైపు సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అండగా నిలుస్తుండటం విశేషం. సినీ నటుడిగా మాత్రమే కాకుండా సేవామూర్తిగా కూడా కృష్ణసాయి మంచి గుర్తింపు సంపాదించుకుంటున్నారు

# బీసీ హాస్టళ్లు బేష్

- ఐవీఆర్ఎస్ సర్వేలో టాప్ ప్లేస్
- సంక్షేమ హాస్టళ్లలో 78.20 శాతంతో అగ్ర స్థానంలో బీసీ హాస్టళ్లు
- విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయ సేకరణలో వెల్లడి
- కూటమి ప్రభుత్వం రాకతో బీసీ బిడ్డల చదువుకు ప్రాధాన్యం
- అధికారంలోకి రాగానే గత ప్రభుత్వపు రూ.110 కోట్ల డైట్ బకాయిల చెల్లింపు
- నాటి నుంచి ఎప్పటికప్పుడు డైట్, కాస్మోటిక్ బిల్లుల మంజూరు
- విద్యార్థుల ఆరోగ్య, ఆహార భద్రతకు పెద్దపీట
- ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్ల ఏర్పాటు
- బీసీ హాస్టళ్లలో మొట్టమొదటిసారిగా ఎఫ్ఆర్ఎస్ శ్రీకారం
- ఎఫ్ఆర్ఎస్ తో ఏడాదిలో రూ.6 కోట్ల ఆదా
- హెచ్.పి.టి.ఎస్. యాప్ తో నిరంతర పర్యవేక్షణ
- సత్ఫలితాలచ్చిన మంత్రి సవిత ఆకస్మిక తనిఖీలు, సమీక్షలు
- ఇటీవల టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన బీసీ విద్యార్థులు





**అమరావతి : మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి ప్రభుత్వం రాకతో బీసీ బిడ్డల విద్యకు ఆసరాగా నిలిచే హాస్టళ్లు మెరుగైన పనితీరుతో ముందంజలో నిలుస్తున్నాయి. మౌలిక సదుపాయల కల్పన, ఆరోగ్యకరమైన మెనూ, బోధనలతో రాష్ట్ర స్థాయిలో బీసీ హాస్టళ్లు అగ్రగామిగా నిలిచాయి. పరిశుభ్రమైన వాతావరణం, పరిశుద్ధమైన తాగునీటి కల్పన, ఆరోగ్యభద్రతతో కూడిన విద్యను అందించడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల మనస్సును బీసీ హాస్టళ్లు గెలుచుకున్నాయి. హాస్టళ్ల నిర్వహణపై ప్రభుత్వ ఐవీఆర్ సర్వేలో మిగిలిన సంక్షేమ హాస్టళ్లకంటే బీసీ సంక్షేమ హాస్టళ్లు 78.02 శాతం సంతృప్త స్థాయిలతో ప్రథమ స్థానంలో నిలిచి ఔరా అనిపించుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 1110 బీసీ బాలురు, బాలికల హాస్టళ్లు ఉన్నాయి. గత ప్రభుత్వంలో బీసీ సంక్షేమ హాస్టళ్లు పూర్తిగా నిరాదరణకు గురయ్యాయి. నిధులు విడుదల చేయకపోవడంతో మరమ్మతులు సైతం నోచుకోలేకపోయాయి. కనీసం డైట్ బిల్లు కూడా చెల్లించకపోవడంతో బీసీ బిడ్డలు అర్థాకలితో నరకం చూశారు. కాస్మోటిక్ ఛార్జీలు సైతం చెల్లించిన పాపానపోలేదు. దినదిన గండంగా ఆ అయిదేళ్లు బీసీ హాస్టళ్లలో చదివే విద్యార్థులు కాలం నెట్టుకొచ్చారు. కూటమి ప్రభుత్వం రాకతో ఇతర సంక్షేమ హాస్టళ్లతో పాటు బీసీ సంక్షేమ హాస్టళ్లకు మంచిరోజులు ప్రారంభమయ్యాయి. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు బీసీ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ముందుగా బీసీ బిడ్డల ఆకలి తీర్చేలా రూ.110 కోట్ల మేర డైట్ బకాయిలను చెల్లించారు. నాటి నుంచి ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తూ వస్తున్నారు. కాస్మోటిక్ ఛార్జీలను సైతం విద్యార్థులకు సకాలంలో చెల్లిస్తున్నారు. 23 నెలల కాలంలో బీసీ హాస్టళ్ల మరమ్మతులు, ఇతర నిర్మాణాల కోసం రూ.100 కోట్లు వెచ్చించారు. రూ.2 కోట్లతో 104 హాస్టళ్లలో విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ అందజేయడానికి ఎస్.ఆర్. శంకరన్ రిసోర్స్ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో బీసీ బిడ్డలు 85.99 శాతం ఉత్తీర్ణత సాధించారు.

**విద్యార్థుల ఆరోగ్య భద్రతకు పెద్దపీట** విద్యతోనే బీసీలను అన్ని రంగాల్లోనూ ప్రగతి సాధించగలరన్నది సీఎం చంద్రబాబు ఉద్దేశం. అందుకే బీసీ బిడ్డల విద్యకు, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ బీసీ హాస్టళ్లలో మౌలిక సదుపాయల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా 971కి పైగా మరుగుదొడ్ల నిర్మాణం విస్తృతంగా చేపట్టారు. ఇప్పటికే కొన్ని హాస్టళ్లలో నిర్మాణాలు పూర్తికాగా, మరికొన్నింటిలో మరో నెల రోజుల్లో ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయనున్నారు. అన్ని హాస్టళ్లలో పరిశుభ్రమైన తాగునీరు అందించడానికి రూ.21 కోట్లతో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. దోమల నివారణే లక్ష్యంగా రూ.6 కోట్లు వెచ్చించి, అన్ని హాస్టళ్లలోనూ తలుపులకు, కిటికీలకు దోమ తెరలు ఏర్పాటు చేశారు. హాస్టళ్లలో నిరంతర విద్యుత్ సరఫరా చేసేలా రూ.20 కోట్లతో ఇన్వర్టర్లను ఏర్పాటు చేసింది. వంట పాత్రలు, ఇతర సామాగ్రి కోసం రూ.18 కోట్లు అందజేసింది. పౌష్టికాహారం అమలులో భాగంగా హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం అందిస్తు న్నారు. మెనూ సక్రమంగా అమలు కోసం కుక్ లు, కమాటీలను ప్రభుత్వం ఇప్పటికే నియమిం చింది. హాస్టళ్లలో పరిశుభ్రత కోసం 1,291 పారిశుధ్య సిబ్బందిని త్వరలో నియమిం చడానికి చర్యలు చేపట్టింది. బీసీ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు ఆరోగ్య, ఆహార భద్రతతో కూడిన విద్య అందించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం.

**ఎఫ్ఆర్ఎస్ తో రూ.6 కోట్ల ఆదా** బీసీ హాస్టళ్లలో నిర్వహణలో పారదర్శకతకు పెద్దపీట వేయసాగారు. విద్యార్థుల హాజరులో ఆరోపణలకు తావులేకుండా ముఖ ఆధారిత హాజరు(ఎఫ్ఆర్ఎస్)ను తీసుకొచ్చారు. ఇందులో భాగంగా హాస్టల్ సిబ్బందికి సైతం ఎఫ్ఆర్ఎస్ ను అమలు చేశారు. ఈ వ్యవస్థను అమలు చేయడంతో విద్యార్థుల హాజరు మెరుగవ్వడమే కాకుండా విధి నిర్వహణలో సిబ్బంది సమయపాలన పాటించ సాగారు. అన్నింటికంటే ముఖ్యంగా విద్యార్థుల మెనూకు అవసరమయ్యే నిత్యావసర సరుకుల దుర్వినియోగానికి అడ్డుకట్టపడింది. దీనివల్ల నెలకు రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకూ, ఏడాదికి రూ.6 కోట్లకు పైబడి ఆదా అయ్యింది. ఎఫ్ఆర్ఎస్ విధానం మొట్టమొదటిసారిగా బీసీ హాస్టళ్లలో అమలు చేయడం విశేషం. హాస్టల్ సిబ్బందికి కేవలం ఆదేశాలతోనే సరిపెట్టకుండా, విధి నిర్వహణలో పారదర్శకత, పర్యవేక్షణ కోసం హెచ్.పి.టి.ఎస్. యాప్ ను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, డీబీసీడబ్ల్యూవోల పనితీరును ఈ యాప్ ద్వారా మరింత మెరుగుపరచడానికి వీలుకలిగింది. హాస్టళ్లలో మెనూ అమలు, పరిశుభ్రత, మరుగుదొడ్లు, తాగునీటి కల్పనపై ఏ రోజుకారోజు ఫొటోలను ఈ యాప్ లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. దీనివల్ల హాస్టళ్లలో పరిస్థితులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం రాష్ట్ర స్థాయి అధికారులకు కలిగింది.

**ఐవీఆర్ఎస్ సర్వేలో బీసీ హాస్టళ్లు టాప్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీ హాస్టళ్ల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించింది. రూ.వందల కోట్లు వెచ్చిస్తూ, విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు వసతి అందిస్తోంది. నిధులు విడుదలతోనే చేతులు దులుపుకోకుండా, అంతిమంగా విద్యార్థులకు ఫలాలు అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఐవీఆర్ఎస్ సర్వే చేపట్టంది. ఈ సర్వేలో భాగంగా నేరుగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి, బీసీ హాస్టళ్ల పనితీరుపై ఆరా తీయసాగింది. ఈ సర్వేలో మిగిలిన సంక్షేమ హాస్టళ్ల కంటే బీసీ హాస్టళ్ల నిర్వహణ భేషుగ్గా ఉన్నట్లు వెల్లడైంది. 2025–26 విద్యా సంవత్సరంలో రెండు పర్యాయాలు ఐవీఆర్ సర్వే ద్వారా ప్రభుత్వం తల్లిదండ్రుల అభిప్రాయాలు సేకరించింది. గతేడాది డిసెంబర్ 26 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 26 వరకూ మొదట విడతగా, ఈ ఏడాది మార్చి 26 నుంచి ఏప్రిల్ 26 వరకూ రెండో విడతగా ఐవీఆర్ఎస్ సర్వేగా తల్లిదండ్రులు అభిప్రాయాలు తీసుకుంది. హాస్టల్ నిర్వహణా తీరు ఎలాగుంది... వార్డెన్ల పనితీరు... మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారా..? అని మూడు ప్రశ్నలకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సమాధానం రాబట్టారు. మొదటి విడత సర్వేలో 71.30 శాతం. రెండో విడతలో 78.20 శాతం మంది సంతృప్తి వ్యక్తంచేశారు. మిగిలిన సంక్షేమ హాస్టళ్లకంటే బీసీ హాస్టళ్ల నిర్వహణపై విద్యార్థుల తల్లిదండ్రులిచ్చిన సంతృప్త స్థాయి అధికంగా ఉండడం విశేషం.

**మంత్రి సవిత నిరంతర పర్యవేక్షణతో సత్ఫలితాలు**

గత ప్రభుత్వంలో బీసీ హాస్టళ్లకు నిధులు మంజూరు చేయకపోవడమే కాకుండా పర్యవేక్షణకు సైతం నోచుకోలేకపోయాయి. జగన్ ప్రభుత్వంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రులు హాస్టళ్లను సందర్శించిన పాపానపోలేదు. మొక్కుబడిగా అయిదేళ్ల కేవలంలో ఒకట్రెండు హాస్టళ్లను సందర్శించి మమ అనిపించేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడడం, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఎస్.సవితకు సీఎం చంద్రబాబు నాయుడు బాధ్యతలు అప్పగించడంతో బీసీ హాస్టళ్ల దశ తిరిగింది. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టళ్లను మంత్రి సవిత సందర్శిస్తూ వస్తున్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తూ, నేరుగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని, అక్కడికక్కడే వాటికి పరిష్కారం చూపుతూ వస్తున్నారు. డీబీసీడబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలతో తరుచూ సమీక్షా సమావేశాలు నిర్వహించి, మెనూ అమలు, హాస్టళ్ల అభివృద్ధి, విద్యార్థులను పరీక్షలకు సన్నదద్ధతపై దిశానిర్దేశం చేయసాగారు. అటు కూటమి ప్రభుత్వం, ఇటు మంత్రి సవిత నిరంత పర్యవేక్షణతో టెన్త్, ఇంటర్ లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు అత్యుత్తమ పలితాలు సాధించారు.

## నిరంతరం ప్రజా సేవలో ఉండాలి..

మాజీ మంత్రి జోగు రామన్న పిలుపు..

ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్‌కు ఘన సన్మానం..




**కొమురం భీమ్ అసిఫాబాద్, మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి జోగు రామన్నను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో జోగు రామన్న ఎండీ అహ్మద్ ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నిరంతరం ప్రజా సేవలో ముందుండాలని సూచించారు. అదేవిధంగా, ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అదిలాబాద్ వైస్ చైర్మన్ రోహిత్,ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్‌ను శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సయ్యద్ సాజిద్ కూడా అహ్మద్‌ను ప్రత్యేకంగా సత్కరించారు. మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ యునుస్ ఆక్బని ఎండీ అహ్మద్‌కు శాలువా కప్పి ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ నిసార్, ఫిరోజ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.


## గోలేటి స్పోర్ట్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా దీకొండ సంజీవ్‌కుమార్



**కొమురం భీమ్ ఆసిఫాబాద్, మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గోలేటి స్పోర్ట్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన దీకొండ సంజీవ్‌కుమార్ ను నియమించినట్లు రీజియన్ చైర్‌పర్సన్ బొమ్మ బాపు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ క్లబ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని చెప్పారు. సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తూ క్లబ్‌కు మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సభ్యుల సహకారంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు

## తాగునీటి సమస్యపై తక్షణమే స్పందించిన తుంగపిండి రాజ లింగు కమీషనర్.







**మందమర్రి మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మందమర్రి మున్సిపాల్టీ ఫరిధిలోని 16వ వార్డు దీపక్ నగర్ పరిధిలో గత 10 రోజులుగా వృధా అవుతున్న తాగునీటి పైపులైన్ మరమ్మత్తుల సమస్యపై కాలనీ వాసులు అందజేసిన వినతి పై తక్షణమే స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ కమీషనర్ రాజలింగు గారికి ధన్యవాదాలు.వేసవి కాలం దృష్ట్యా తాగునీటి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణం లొ పైప్ లైన్ దెబ్బతిని నీరు వృధాగా పోవడంతో కాలనీ వాసులు తాగునీటి కోసం అనేక ఇబ్బందులు ఏదుర్కొన్నారు. దీనిపై కాలనీ వాసులు గురువారం అందజేసిన వినతి పై తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతి పదికన మరమ్మత్తులు చేపించి సమస్యను పరిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాము.

## మందమర్రి సింగరేణి గ్రౌండ్లో సీనియర్ సిటిజన్లకు ఉచిత యోగ ఆరోగ్య శిక్షణ తరగతులు.




**మందమర్రి మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సీనియర్ సిటిజెన్లకు ఈనెల 11వ తేదీ నుండి ఆగస్టు 10వ తేదీ వరకు ఉచిత యోగ మరియు ఆరోగ్య శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపెడి రాజలింగు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ సోమవారం 11 తేదీ నుండి ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుంచి ఏడు గంటల వరకు ఉచిత యోగ ఆరోగ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తామని అందరూ పాల్గొనాలని తెలిపారు. ప్రతిరోజు అందరూ యోగ చేయడం ద్వారా శ్వాస గుండె వ్యాధులు బిపి షుగర్లు, మోకాళ్ల నొప్పులు పెరాల్సిస్ లాంటి అన్ని రకాల ఆరోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చని ఆయన అన్నారు. మందమర్రి ప్రజలందరూ ఆరోగ్యం పై అవగాహన చైతన్యం పెంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో యోగా టీచర్లు కొంపెల్లి రమేష్ బర్ల సదానందం రిటైర్డ్ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు సంపత్ గుండెబోయిన సారయ్య యోగా హాల్ సీనియర్ సభ్యులు గంప అనిల్ శ్రీనివాస్ సూర్య నమస్కారాల గిన్నిస్ రికార్డు మద్ది శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మానవ హక్కుల పరిరక్షణకు సాయికిరణ్ సేవలు ఆదర్శం : ఎమ్మెల్యే మల్లారెడ్డి



**శామీర్‌పేట, మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ అండ్ లీగల్ అవేర్నెస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గడ్డమీది సాయి కిరణ్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. సమాజ సేవా దృక్పథంతో ముందుకు సాగే సాయి కిరణ్ వంటి యువ నాయకులు మానవ హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ప్రజలకు చట్టపరమైన అవగాహన కల్పిస్తూ, బాధితులకు అండగా నిలిచే దిశగా ఆయన సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు. సంస్థ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించడంలో ముందుండాలని సూచించారు.వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన గడ్డమీది సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ.. సమాజంలో మానవ హక్కుల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రతి ఒక్కరికీ న్యాయం అందేలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్, ఎండీ కమలాకర్, యూత్ ప్రెసిడెంట్ ఎల్లంకి పూజిత, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు బత్తినీ మీనా, వైస్ ప్రెసిడెంట్ తిరుపతి జంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## కంబదూరు లో రూ. లక్ష విలువైన వేరుశనగ పొట్టు చోరీ



**కంబదూరు మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కంబదూరు మండలం ఐపార్సపల్లి గ్రామ శివారులో రైతు రంగా నాయకు చెందిన సుమారు లక్ష రూపాయల విలువైన వేరుశనగ పొట్టును దొంగలు శుక్రవారం అర్థరాత్రి తర్వాత ఎత్తుకెళ్లారు. బాధితుడు శనివారం మధ్యాహ్నం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## ఘనంగా 90 వసంతాల ఆకాశవాణి వేడుకల కార్యక్రమం

**రేపు తుమ్మలపల్లి కళా క్షత్రంలో స్వర సంధ్య మ్యూజికల్ కార్యక్రమం**

**విశ్వసనీయతకు మారుపేరు ఆకాశవాణి - నేటి తరానికీ స్ఫూర్తిదాయకం**






**విజయవాడ, మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి** ఆకాశవాణి 90 వసంతాల సందర్భంగా ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ జైన్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారని అందులో భాగంగా ఆకాశవాణి రీజినల్ ఛానెల్ మేనేజర్ ఎమ్. సోమేశ్వరరావు, ఆకాశవాణి కార్యక్రమ విభాగాధిపతి జి. దివ్య, న్యూస్ విభాగాధిపతి టి. హెన్రీ రాజ్ లు శనివారం ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రీజినల్ ఛానెల్ మేనేజర్ ఎమ్. సోమేశ్వరరావు మాట్లాడుతూ తొమ్మిది దశాబ్దాలుగా ఆకాశవాణి విజయవాడ కేంద్రం సమాజంలోని ప్రతి వర్గానికి చేరువవుతూ విశిష్ట సేవలు అందిస్తోందన్నారు. కళాకారులకు నిలయంగా, రైతులకు నేస్తంగా, యువతకు స్నేహితుడిగా నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. ఈ కేంద్రం ద్వారా ఎం.బాలమురళీకృష్ణ, కె.విశ్వనాథ్, గొల్లపూడి మారుతీరావు, కొంగర జగ్గయ్య వంటి దిగ్గజాలు తమ ప్రయాణాన్ని సాగించారన్నారు. విద్య, వ్యవసాయం, సాహిత్యం, సంగీత, సాంస్కృతిక రంగాల్లో విజ్ఞానదాయకమైన కార్యక్రమాలను ప్రసారం చేస్తూ ఈ కేంద్రం అగ్రగామిగా నిలుస్తోందన్నారు. ఆకాశవాణి కేవలం వార్తలకే పరిమితం కాకుండా కథలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలను వినూత్న రీతిలో ప్రజలకు అందిస్తోందన్నారు. పాత తరం నుండి నేటి తరం వరకు అందరికీ చేరువయ్యేలా తన ప్రసార పద్ధతులను మార్చుకుంటూ, ప్రస్తుతం డిజిటల్ మోడ్‌లో కూడా ప్రసారాలను కొనసాగిస్తోంది. భారతదేశంలో సుమారు 585 స్టేషన్లతో, 92.5% ప్రజలకు మరియు 99.17% భౌగోళిక ప్రాంతానికి ఆకాశవాణి తన సేవలను విస్తరించిందన్నారు. ఆకాశవాణి అందించే వార్తలు అత్యంత వాస్తవమైనవని, నమ్మదగినవిగా గుర్తింపు పొందాయన్నారు. 1936లో మొదటి రేడియో స్టేషన్ ప్రారంభమైందని ఎమ్. సోమేశ్వరరావు పేర్కొన్నారు. ప్రొగ్రామ్ విభాగాధిపతి గుడుపూడి దివ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఆకాశవాణి 90వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ జైన్ ఆదేశాల మేరకు, జూన్ 8, 2025 నుండి జూన్ 8, 2026 వరకు ఏడాది పొడవునా వివిధ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మే 10 (ఆదివారం) సాయంత్రం 6 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సర్వేపల్లి సిస్టర్స్ గాత్ర కచేరీ, గరగ నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల విజేతలకు మే 10న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బహుమతులు అందిస్తామన్నారు. మే 19 ఉదయం 6:30 గంటలకు నగరంలో ప్రత్యేక వాకథాన్ నిర్వహిస్తున్నామన్నారు. వాస్తవమైన వార్తలకు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారానికి ఆకాశవాణి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందన్నారు. ప్రస్తుతం యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, ఎక్స్ వంటి సోషల్ మీడియా వేదికల్లోనూ కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆకాశవాణి న్యూస్ విభాగాధిపతి హెన్రీ రాజ్ మాట్లాడుతూ.. మారుతున్న కాలంలో సమాచార విప్లవం ఎన్ని మలుపులు తిరిగినా, ఆకాశవాణి తన విశ్వసనీయతను, ప్రామాణికతను కాపాడుకుంటూనే ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియా, టీవీ ఛానళ్ల హడావిడిలో నేటి తరానికి ఆకాశవాణి విశిష్టతపై అవగాహన తగ్గుతోందని, దాని ప్రాముఖ్యతను చాటిచెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన కోరారు. ఒకప్పుడు గడియారాల్లో సమయాన్ని సరిచేసుకోవడానికి ఆకాశవాణి సమయాన్నే అందరూ ప్రామాణికంగా భావించేవారని, ఆ సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. టీఆర్పీ రేటింగ్‌ల కోసం కాకుండా, అత్యంత జెన్యూన్‌గా, వాస్తవ ఆధారిత వార్తలను అందించడమే ఆకాశవాణి ప్రత్యేకతన్నారు. ప్రస్తుత కాలంలో రేడియో సెట్లు అందుబాటులో లేకపోయినా, న్యూస్ ఎయిర్ వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ల ద్వారా ప్రపంచంలో ఎక్కడి నుంచైనా వార్తలు, చర్చా కార్యక్రమాలు వినవచ్చన్నారు. ఆకాశవాణి సంకేతాలు అంతర్జాతీయ స్థాయిలో యూరప్ దేశాల్లో అందుతున్నాయని, ఇటీవల బెల్జియం నుండి వచ్చిన స్పందనే దీనికి నిదర్శనమని హెన్రీ రాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆకాశవాణి రీజినల్ ఛానెల్ మేనేజర్ ఎమ్. సోమేశ్వరరావు, ఆకాశవాణి కార్యక్రమ విభాగాధిపతి జి. దివ్య, న్యూస్ విభాగాధిపతి టి. హెన్రీ రాజ్ లు స్వర సంధ్య (కల్చరల్ కార్యక్రమాల) పోస్టర్ ను ఆవిష్కరించారు.

## న్యాయ్యమైన వస్తువులు విక్రయించి ప్రజల మన్ననలను పొందండి - ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడివాడ,మే 9 (వార్తాప్రభ) :** ప్రజలకు న్యాణమైన వస్తువులు విక్రయించి మన్నలను పొందలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక ఎన్‌టిఆర్ ఇండిరో స్టేడియం సమీపంలోని న్యూ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన వాసవి మొబైల్స్ షోరూంను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడతూ యువత నేడు సెల్‌ఫోన్‌ను ఎక్కువగా ఉపయోగించడం జరుగుతుందని వారికి న్యాణ్యమైన, అతి తక్కువ ధరకు లభించే ఫోనులను అందించి వారి మన్నలను పొంది షాపు యాజమనులు మనేపల్లి కోటేశ్వరరావు, బాలకృష్ణ, మనేపల్లి ధనుంజయ్, నాగేశ్వరరావు, మహిత, మోహనలక్ష్మిలు వ్యాపారంలో అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్యన్ గోకవరపు సునీల్, టిడిపి పట్టణాధ్యక్షుడు పండాౖజు సాంభయ్య, టిటిపి నాయకులు చేరుకూరి జగన్‌మోహనరావు, డి.రంగబాబు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, వెనిగండ్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సియం రిలిఫ్ ఫండు పేదలకు వరం - ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడివాడ,మే 9 (వార్తాప్రభ) :** సియం చంద్రబాబు పేదలకు వైద్యం అదుబాటులోకి తీసుకు రావడమే కాకుండ ప్రవైట్ అసుపత్రిలో వైద్యం చేయించుకున్న రోగులకు సియం రిలిఫ్ పండుతో ఎన్నో కుటుంబాలను అందుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో పలు వార్డులకు చెందిన 40 మంది రోగులకు సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు పండాౖజు సాంభయ్య, నాయకులు లింగం ప్రసాద్, కోడాలి రాజా, పులవర్తి డేవిడ్,త మేరుగు మెజేష్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిఘ్నేశ్వర స్వామి అభివృద్ధికి రూ.10, 116లు అందజేత



**గుడివాడ,మే 9 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి నిమిత్తం పట్టణానికి చెందిన విక్కుర్తి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం అయన భార్య కస్తూరి, కుమారుడు విక్కుర్తి పోతురాజు శనివారం 10,116/-లు విరాళం అలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి ధర్మకర్తలు భక్తులు, పాల్గొన్నారు.

## పెరగనున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధర?

- అంతర్జాతీయ మార్కెట్‌లో భారీగా పెరిగిన ముడిచమురు ధర
- బ్యారెల్ ధర 70 డాలర్ల నుంచి 126 డాలర్లకు చేరిన వైనం
- మే 15 లోపు ఇంధన ధరలు పెరిగే అవకాశం



**న్యూఢిల్లీ, మే 9 (వార్తాప్రభ) :** మన దేశంలో వాహనదారులపై పెట్రోల్, డీజిల్ ధరల భారం పడే సూచనలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు భారీగా పెరగడంతో, ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఎదుర్కొంటున్న నష్టాల నేపథ్యంలో మే 15 లోపు ఇంధన ధరల పెంపు తప్పకపోవచ్చని తెలుస్తోంది. అంతర్జాతీయంగా ముడిచమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుండి ఏకంగా 126 డాలర్లకు చేరుకోవడంతో, చమురు సంస్థలు ప్రతి నెలా దాదాపు రూ. 30,000 కోట్ల నష్టాన్ని చవిచూస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం, చమురు సంస్థలు కలిసి లీటర్ పెట్రోల్‌పై దాదాపు రూ. 24 భారాన్ని భరిస్తూ వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తున్నాయి. అయితే, పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడి వల్ల ధరల సవరణ అనివార్యంగా కనిపిస్తోంది.

**ఒకవేళ ధరల పెంపునకు ఆమోదం లభిస్తే.. ఎంత పెరిగే అవకాశం ఉంది?**

పెట్రోల్, డీజిల్: లీటరుకు రూ. 4 నుండి రూ. 5 వరకు పెరగవచ్చు. వంట గ్యాస్: సిలిండర్‌పై రూ. 40 నుండి రూ. 50 వరకు పెరిగే అవకాశం ఉంది. గత నాలుగు ఏళ్లుగా (2022 నుండి) ఇంధన ధరల్లో పెద్దగా మార్పులు లేవు, కాబట్టి ఇది వాహనదారులపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. మధ్య ప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలు మరియు హోర్ముజ్ జలసంధిలో సరఫరాకు అంతరాయం కలగడం వల్ల ప్రపంచవ్యాప్త చమురు సరఫరాలో 20 శాతం ప్రభావితమైంది. ఇది ముడిచమురు ధరలను ఆకాశానికి చేర్చింది. భారత్ ప్రస్తుతం రష్యా, అమెరికా, పశ్చిమ ఆఫ్రికా దేశాల నుండి దిగుమతులను పెంచడం, ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించడం ద్వారా పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తోంది. అయితే, ద్రవ్యోల్బణం పెరగకుండా ఉండటానికి, చమురు సంస్థల ఆర్థిక స్థితిని కాపాడటానికి ప్రభుత్వం ఇప్పుడు సమతుల్య నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.


## జాకబ్ మెమోరియల్ చర్చి అధ్వర్యంలో క్రికెట్ మ్యాచ్‌లు అభినందనీయం - ఎమ్మెల్యే వెనిగండ్ల





**గుడివాడ,మే 9 (వార్తాప్రభ) :** స్థానిక వికెఆర్ అండ్ విఎన్‌బి పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం జాకబ్ మెమోరియల్ చర్చ్ ఆధ్వర్యంలో పాస్టర్ వేసుపోగు విజయబాబు నేతృత్వంలో సంఘస్తుల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సాధారణంగా చర్చ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు కూడికలు నిర్వహించడం తాను ఇప్పటివరకు చూశానని, కానీ పాస్టర్ విజయ్‌బాబు విన్నుతంగా సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరి మధ్య స్నేహభావం కలగాలని ఉద్దేశంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము యువతతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి వాళ్ళని ఉత్సాహపరిచారు. ఈ పోటీల్లో విజేతగా నిలిచిన వారికి జనసేన నాయకులు వెంకట్ స్పాన్సర్షిప్‌తో బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొదమల ఎలైజా, హేన్రి, ఎలీషా, ఆనంద్‌పాల్, సంఘ యవనస్తులు, స్త్రీలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్యురాలు కుమార్తె ఇండోనేసియాల్ చిన్నపిల్లల ఆత్మహత్యలపై మట్లాడం అభినందనీయం - మాజీ ఐఎఫ్ఎస్ కాకోల్లు





**గుడివాడ,మే 9 (వార్తాప్రభ) :** ప్రముఖ వైద్యురాలు యలమంచిలి రోజా కుమార్తె తన్మయిచౌదరి ఇటివల ఇండోనేషియాలోని బాలి ద్వీపంలో జరిగిన మామ్ అండ్ బేబీ ఫెస్టివల్ సదస్సులో పాలొని చిన్నపిల్లల అత్మహత్యల నివారణపై మాట్లాడడం గుడివాడకే గర్వకారణమాని మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకోల్లు బస్మాకరరావు అన్నారు. శనివారం స్థానిక నాగవరపాడు సమీపంలోని పిలికాన్ హాస్పిటల్ నిర్వాహకురాలు డాక్టర్ యలమంచిలి రోజా ఆమె కుమార్తె తన్మయిచౌదరిలను మాజీ ఐఎఫ్ఎస్ కాకోల్లు అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఒత్తిడిని యోగ ద్వారా ఎలా అధిగమించవచ్చో చిన్నారి తన్మయిచౌదరి ఇచ్చిన సూచనలు నిర్వాహకులను ఆకట్టుకోవడంతో ఆమెకు జ్ఞాపిక, సర్టిఫికెట్ అందజేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాకరాల సుభాస్‌చంద్రబోస్(సురేష్), పిరమిడ్ ధ్యాన కేంద్రం జిల్లా అధ్యక్షురాలు రాజకుమారి, దాసాంజనేయస్వామి పాలకవర్గ అధ్యక్షులు కొలుసు వెంకటకృష్ణారావు, పల్లపోతూ శ్రీనివాస్, మల్లికార్జునరావు న్యాయవాదులు రాజ్యలక్ష్మి, కొలుసు రాజా,పాల్గొనారు.

## స్టార్టప్‌లు పెద్ద పరిశ్రమల స్థాయికి ఎదగాలి

- అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి
- యువత, స్వయం సహాయక సంఘాల మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- డిజిటల్ మార్కెటింగ్‌కు చేరువ కావాలి
- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**విజయవాడ, మే 9 (వార్తాప్రభ) :** జిల్లాలో యువత, స్వయం సహాయక సంఘాల మహిళలు స్టార్టప్‌ల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పేర్కొన్నారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన వ్యాపారాలు సమర్థవంతమైన ప్రణాళిక, నాణ్యత, మార్కెటింగ్ విధానాలతో ముందుకు సాగితే పెద్ద పరిశ్రమల స్థాయికి ఎదగగలవని అన్నారు. శనివారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టర్ కార్యాలయంలోని శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్లో అర్బన్ జిల్లా సమాఖ్య, ఫౌండర్స్ రూఫ్, వివిధ స్టార్టప్ ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. మహిళల భద్రత, స్మార్ట్ వెహికల్ మేనేజ్మెంట్, ప్రోటీన్ ఇన్ఫ్యూజ్డ్ కాఫీ, డిహైడ్రేషన్, ఎకో ఫ్రెండ్లీ టెక్నాలజీ.. ఇలా వివిధ భాగాల్లో స్టార్టప్ లు ప్రారంభించిన యువతతో సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని వినూత్న ఆలోచనలతో వ్యాపార రంగంలో ముందుకు సాగాలని యువతకు సూచించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో మార్కెటింగ్ విధానాలు వేగంగా మారుతున్నాయని, సోషల్ మీడియా, ఈ-కామర్స్ వేదికలను ఉపయోగించుకోవడం ద్వారా స్థానిక ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను డిజిటల్ మార్కెటింగ్ ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లవచ్చని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణలు, ఆర్థిక సహాయం, ప్రోత్సాహక పథకాలను వినియోగించుకుని స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలని సూచించారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్బన్ సమాఖ్య ప్రెసిడెంట్ కె.మీనాక్షి, ఎస్ హెచ్ జి పారిశ్రామికవేత్తలు వాణి, మాధురి, కృష్ణవేణి, ఫౌండర్స్ రూఫ్ సారధులు విష్ణు, జగదీష్, వివిధ స్టార్టప్ ల స్థాపకులు ఉజ్వల్ బొర్రా, విఠల్, సతీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఉద్యోగోన్నతులు ఏవీ...?

- ఏళ్ల తరబడి ఇంచార్జ్ ల పాలనేనా...?
- ఏళ్లతరబడి ఉద్యోగోన్నతి కోసం ఎదురు చూస్తున్న అధికారులకు నిరాశే....!

(విజయవాడ-బ్యూరో చీఫ్)

**విజయవాడ,మే 9 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ(ఎపిఎస్ ఆర్టీసీ)లోని వివిధ విభాగాల్లో ఉద్యోగులకు ఏళ్లతరబడి పనిచేస్తున్నా ఉద్యోగోన్నతులు అందటం లేదు. ఇదే కాకుండా ఏళ్లతరబడి ఇంచార్జ్ అధికారులనే కొనసాగిస్తున్నారు.ఫలితంగా ఏళ్లతరబడి తమకు ఉద్యోగోన్నతి లభిస్తుందని ఎదురుచూ స్తున్న అధికారులకు నిరాశే ఎదురవుతోంది.ఏమి చేయాలో, ఎవ్వరికి చెప్పుకోలేక తమ బాధను దిగమింగుకుంటున్నారు.ఏపీపీటీడీ (ఏపీఎస్ఆర్టీసీ) లో జూనియర్ స్కేల్ ఆఫీసర్స్ (లెవల్-II గెజిటెడ్) ఉద్యోగులకు ఉద్యోగోన్నతు ల్లో త్రీవ జాప్యం కొనసాగుతోంది. అసిస్టెంట్ మేనేజర్ నుంచి జూనియర్ స్కేల్ ఆఫీసర్లు (జెఎస్ఒ-లెవల్-II గెజిటెడ్) స్థాయికి ఉద్యోగోన్నతులు జరగాల్సివుంది. ఇప్పటికే ఆయా కేడర్లకు చెందిన అధికారులు పాలనాపరమైన జాప్యంతో తీవ్ర మనోవేధనకు గురౌతున్నారు.ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనమైనప్పటికీ, వందలాదిమంది ఉద్యోగుల క్యాడర్ల ఉద్యోగుల పురోగతి నిలిచిపోయింది. ప్రస్తుత 2025-26 ప్యానల్ ఇయర్ల ఉద్యోగోన్నతులు 04 మే 2026 నాటికి పూర్తి చేయాల్సివుంది.ఈ మేరకు సాధారణ పరిపాలనాశాఖ (జిఎడి) స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. 2024-25 ఏడాదిలో ఏపీపీటీడీలో ఒక్క జె ఎస్ వొ ఉద్యోగోన్నతి కూడా జరగలేదు. ప్రస్తుత గడువు పూర్తయినా జీఎడి పెద్దగా స్పందించిన దాఖలాలు లేవు.మొత్తం 126 మంజూరైన డిపో మేనేజర్ పోస్టుల్లో 71 పోస్టులు ప్రస్తుతం ఇంచార్జ్ అధికారులతోనే నడుస్తున్నా యి.జీవ 68 ప్రకారం (ఆపరేషనల్, మెకానికల్, పర్సనల్,స్టోర్స్,అకౌంట్సు, సివిల్ డిపార్టుమెంట్ల లో విభాగాల వారీగా నిష్పత్తిని (50 పోస్టుల సైకిల్ ప్రాతిపదికన) సర్టవస్ రూల్ లో చేర్చలేదనే సాంకేతిక కారణంతో ఉద్యోగోన్నతులను నిలిపేయటంతో అర్హులైన అధికారులకు తీవ్రమైన అన్యాయంజరుగుతోంది. ప్రస్తుతం 105 మంది అసిస్టెంట్ మేనేజర్లు ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు, అధికార హోదా లేకుండా జూనియర్ స్కేల్ ఆఫీసర్లుగా (డిఎం, ఎటిఎం, ఎఎంఇ, అకౌంట్సు, సివిల్)బాధ్యతలను నిర్వహిస్తున్నారు. వీరిలో చాలా మంది మూడేళ్లకుపైగా ఇంచార్జ్ అధికారులుగానే కొనసాగుతున్నారు.కొందరు అధికారులకు జెఎస్‌వొ హోదా, ప్రయోజనాలు అందకుండానే ఉద్యోగ విరమణ పొందుతున్న వారు కూడా ఉండటం అత్యంత విచారకరం.ఇలాంటి చర్యలు కేవలం అధికారులకే కాకుండా క్రిందిస్థాయి సిబ్బందిపైన కూడా తీవ్రస్థాయిలో పడుతున్నా యి.జెఎస్‌వొ పోస్టులు భర్తీకి నోచుకోకపోవటంతో పలు విభాగాల్లో ఉద్యోగోన్నతులు జరగటంలేదు. ఇంచార్జ్ అధికారులతోనే పనులు చేయిస్తున్నా రు.దీంతో క్షేత్రస్థాయిలోని కండక్టర్లు, డ్రైవర్లు, శ్రామిక్ కేడరు ఉద్యోగోన్నతులకు కూడా ఆటంకం కల్గుతోంది. పెన్షన్, సివిల్ విభాగాల్లో కూడా అనవసర జాప్యం కొనసాగుతోంది. డిపో మేనేజర్ల పోస్టులకు సంబంధించి నిష్పత్తి సమస్యలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ, ఎలాంటి సాంకేతిక అడ్డంకులు లేని అకౌంట్ అధికారి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పోస్టుల భర్తీని కూడా చేపట్టడం లేదు. చాలాకాలంగా భర్తీ కూడా జరగటం లేదు. రాష్ట్రముఖ్యమంత్రి, రవాణాశాఖామంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లెవల్-II గెజిటెడ్ (జెఎస్‌వొ) కేడర్లలోని అధికారులకు తక్షణమే ఉద్యోగోన్నతి ఉత్తర్వులు జారీచేయాల్సిన అవసరం ఉందని ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

## పవన్ తో సినిమా తీయాలనేది నా కోరిక: బాలినేని

- పవన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఆయనతో భారీ చిత్రాన్ని నిర్మిస్తానన్న బాలినేని
- తప్పిదాలను ప్రశ్నించినందుకు వైసీపీలో ఇబ్బందులు ఎదుర్కొన్నానని వెల్లడి
- తనకు పదవుల మీద ఆశ లేదని పవన్‌కు చెప్పానన్న బాలినేని



**విజయవాడ,మే 9 (వార్తాప్రభ) :** జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ఒక సినిమా నిర్మించాలనేది తన చిరకాల కోరిక అని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. పవన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఆయన హీరోగా ఒక భారీ చిత్రాన్ని నిర్మించడానికి తాను సిద్ధంగా ఉన్నానని తన మనసులోని మాటను బయటపెట్టారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను ప్రశ్నించినందుకే తాను ఆ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొన్నానని బాలినేని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ఉంటూనే తప్పులను ఎత్తిచూపడం వల్ల తన మంత్రి పదవిని కూడా కోల్పోవాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతుకకు జనసేన సరైన వేదిక అని భావించే తాను ఆ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. జనసేనలో చేరే ముందే పవన్ కల్యాణ్‌కు తన ఉద్దేశాన్ని స్పష్టంగా చెప్పానని ఆయన తెలిపారు. తనకు ఎలాంటి పదవుల మీద ఆశ లేదని, కేవలం పార్టీ బలోపేతం కోసం ఒక సామాన్య కార్యకర్తలా పనిచేస్తానని పవన్‌కు హామీ ఇచ్చానని చెప్పారు.

## మోదీ పర్యటన నేపథ్యంలో రేపు ట్రాఫిక్ ఆంక్షలు: పోలీస్ కమిషనర్

- 2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు
- సభా ప్రాంగణానికి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం
- మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 9 వరకు అమల్లో ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్,మే 9 (వార్తాప్రభ) :** హైదరాబాద్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో రేపు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి వెల్లడించారు. పరేడ్ మైదానంలో నిర్వహించనున్న సభను ప్రశాంతంగా నిర్వహించడానికి దాదాపు 2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభా ప్రాంగణానికి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. బహిరంగ సభ దృష్ట్యా రేపు మధ్యాహ్నం గం.1 నుంచి రాత్రి గం.9 వరకు పరేడ్ మైదాన పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ట్రాఫిక్ ఆంక్షల సమయంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని సూచించారు. రోడ్ల మీద ఎక్కడైనా వాహనాలను పార్కింగ్ చేస్తే వాటిని వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రధాని సభకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 12 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. వాహనదారులు పార్కింగ్ ప్రదేశాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా అక్కడ క్యూఆర్ కోడ్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రద్దీ దృష్ట్యా వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.

## తమిళనాడు సీఎంగా విజయ్... రేపే ప్రమాణ స్వీకారం

- ఇవాళ తమిళనాడు రాజకీయాల్లో నాటకీయ పరిణామాలు
- టీవీకే పార్టీకి మద్దతు ప్రకటించిన వీసీకే, ఐయూఎంఎల్
- 120 సీట్ల బలంతో గవర్నర్ ను కలిసిన విజయ్
- విజయ్ తో భేటీ కోసం కేరళ పర్యటన రద్దు చేసుకున్న గవర్నర్
- రేపు చెన్నై నెహ్రూ స్టేడియంలో ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం



**తమిళనాడు,మే 9 (వార్తాప్రభ) :** తమిళ రాజకీయాల్లో కొద్దిరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్, తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు మార్గం సుగమమైంది. రేపు (ఆదివారం) ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. ఈరోజు చోటుచేసుకున్న నాటకీయ పరిణామాల మధ్య, విజయ్ చెన్నైలోని లోక్‌భవన్‌లో ఇన్‌చార్జ్ గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌తో సమావేశమయ్యారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 120 మంది సభ్యుల మద్దతు తనకు ఉందని, ఇందుకు సంబంధించిన లేఖలను ఆయన గవర్నర్‌కు సమర్పించారు. విజయ్‌తో భేటీ కోసమే గవర్నర్ తన కేరళ పర్యటనను రద్దు చేసుకోవడం గమనార్హం. ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి విజయ్ గవర్నర్‌ను కలవడం ఇది నాలుగోసారి. తమిళనాడు అసెంబ్లీలో మొత్తం 234 స్థానాలు ఉండగా, ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది సభ్యుల మద్దతు (మ్యాజిక్ ఫిగర్) అవసరం. ప్రస్తుతం టీవీకే బలం 120కి చేరడంతో, విజయ్ ముఖ్యమంత్రి కావడం లాంఛనమే అయింది. ఇవాళ వీసీకేతో పాటు ఐయూఎంఎల్ కూడా టీవీకే పార్టీకి మద్దతు ప్రకటించడం విశేషం. విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించేందుకు అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా టీవీకే శ్రేణులు, అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. పలుచోట్ల బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## నెల్లూరు జిల్లాలో ట్రావెల్స్ బస్సు బోల్తా

- మర్రిపాడు మండలంలో బోల్తా పడిన బస్సు
- ప్రమాద సమయంలో బస్సులో 46 మంది పయాణికులు
- ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు

**నెల్లూరు,మే 9 (వార్తాప్రభ) :** నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం సింగనపల్లి వద్ద రోడ్డు ప్రమాదం సంభవించింది. సుమారు 46 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఒక ప్రైవేటు ట్రావెల్ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. తెల్లవారుజామున ప్రయాణికులంతా గాఢనిద్రలో ఉన్న సమయంలో ఈ ప్రమాదం జరగడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించడం, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం పోలీసులు ఈ ప్రమాదానికి గల కారణాలపై దృష్టి సారించారు. బస్సును అతివేగంగా నడపడం లేదా డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధితులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# యశోద హాస్పిటల్స్‌లో అత్యాధునిక ‘మినిమల్లీ ఇన్వాసివ్’ సేవలు ప్రారంభం




**విజయవాడ, మే 9 (వార్తాప్రభ) :** వెన్నెముక సమస్యలతో బాధపడే రోగులకు అత్యాధునిక వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా హైదరాబాద్‌లోని ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ యశోద హాస్పిటల్స్ (సోమాజిగూడ) తమ వెన్నెముక చికిత్స విభాగాన్ని మరింత బలోపేతం చేసింది. శనివారం విజయవాడ బందర్ రోడ్డులోని మ్యాంగో హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ స్థాయి నిపుణులు డాక్టర్ మధుకిరణ్ అరిగెల హాస్పిటల్ ప్రతినిధులు కలిసి మాట్లాడుతూ.. “నేటి కాలంలో వెన్నెముక సర్జరీ అంటే కేవలం నొప్పిని తగ్గించడం మాత్రమే కాదు, పేషెంట్ కదలికలను పునరుద్ధరించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడమే మా లక్ష్యం. క్లిష్టమైన సమస్యలకు కూడా వ్యక్తిగత చికిత్సను అందిస్తూ, తక్కువ సమయంలోనే వారు సాధారణ జీవితం గడిపేలా చేస్తున్నాం” అని తెలిపారు. ఈ నూతన ‘మినిమల్లీ ఇన్వాసివ్ స్పైన్ సర్జరీ’ సేవలను వెల్లడించారు. ఆనంతరం యశోద హాస్పిటల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వీరంకి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రముఖ స్పైన్ సర్జన్ డాక్టర్ మధుకిరణ్ అరిగెల నేతృత్వంలో ఈ విభాగం వినూత్న చికిత్సలను అందుబాటులోకి తెచ్చిందని పేర్కొన్నారు. సింగపూర్‌లోని నేషనల్ యూనివర్సిటీ హెల్త్ సిస్టమ్ నుండి శిక్షణ పొందిన డాక్టర్ మధుకిరణ్‌కు ఈ రంగంలో 12 ఏళ్లకు పైగా అనుభవం ఉందని, ఆయన రాకతో వెన్నెముక చికిత్సలో యశోద హాస్పిటల్స్ మరో మైలురాయిని చేరుకుందని అన్నారు. హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ ఆర్. విజయ్ కుమార్ మాట్లాడుతూ, ‘మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీ’ ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా ఆర్ఐడబ్ల్యూయూనిట్ వంటి అత్యాధునిక టెక్నాలజీ వల్ల అత్యంత తక్కువ కోతతో శస్త్రచికిత్స జరుగుతుంది. రక్తస్రావం, నొప్పి చాలా తక్కువగా ఉంటాయి. ఇన్‌ఫెక్షన్ ముప్పు ఉండదు, రోగులు త్వరగా కోలుకుని డిశ్చార్జ్ అవ్వొచ్చునని అన్నారు. ఈ విభాగంలో స్లిప్ డిస్క్, సయాటికా, స్పైన్ స్టెనోసిస్, వెన్నెముక అరుగుదల, మెడ మరియు నడుము నొప్పి వంటి సాధారణ సమస్యలతో పాటు.. అడ్వాన్స్‌డ్ స్కోలియోసిస్ కరెక్షన్, రోబోటిక్ స్పైన్ సర్జరీ మరియు వెన్నెముక కణితులకు అత్యంత ఖచ్చితత్వంతో కూడిన నావిగేషన్ సిస్టమ్స్ ద్వారా చికిత్స అందిస్తారని అన్నారు.

# కట్టుబడిపాలెం గ్రామస్తులకు తొలగిన మంచినీటి సమస్య

## వార్తా ప్రభ ‘కథనానికి’ స్పందన

**జి.కొండూరు,మే 9 (వార్తాప్రభ) :** మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో ఎట్టకేలకు అధికారుల చొరవతో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. ఈ నెల 9వ తేదీ శనివారం వార్తా ప్రభ దినపత్రికలో ప్రచురించిన ‘గొంతు ఎండుతున్నా పట్టించుకోరా...?’ అనే కథనానికి గ్రామ పంచాయితీ కాధికారులు స్పందించారు. గ్రామానికి గత 15 రోజులుగా నిలిచిపోయిన కృష్ణా జలాల సరఫరాను తిరిగి ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఐ.రామచంద్రరావు ప్రతి వీధి కి వెళ్లి ఎవరి ఇంటి వద్ద అయితే వేస్ట్‌గా నీళ్లను వదిలేస్తున్నారో వారిని హెచ్చరించా రు. శీలలు పీకిఉన్న టాప్ లకు వెంటనే టాపులు పునరుద్దరించాలని నోటీసు ఇచ్చారు. వారికీ నీటి ఎద్దడి వల్ల పడే ఇబ్బందులను వివరించి అవగాహహన కల్పించారు. ప్రతి ఇంటికి మంచినీళ్లు అదేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే జీఐ పైపులకు ఏర్పడిన లీకులను గుర్తించి వాటికి మరమ్మతులకు చేయించుట కు చర్యలు తీసుకుంటమని సెక్రటరీ తెలిపారు.


గొంతు ఎండుతున్నా పట్టించుకోరా..?





# ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహమే లక్ష్యం

- ప్రకృతి సేద్య ఉత్పత్తులతో రైతులు, వినియోగదారులకూ మేలు
- ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మొబైల్ వెహికల్‌ను సందర్శించిన హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత



**విజయవాడ,మే 9 (వార్తాప్రభ) :** ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న ఉత్పత్తులను విక్రయించేందుకు విజయవాడలోని ఎస్ఎల్‌వీ గ్రీన్ విల్లాస్‌లోప్రారంభించిన మొబైల్ వెహికల్‌ను రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆహార స్వయంసమృద్ధి సాధనలో ప్రకృతి వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. పరిమిత వనరులతోనే ఇతర దేశాలు మిద్దె తోటల ద్వారా గణనీయమైన దిగుబడులు సాధిస్తున్నాయని, మన రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను సమర్థంగా వినియోగిస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విజయవాడ వంటి పట్టణ ప్రాంతాల్లో నైట్ ఫుడ్ కోర్టుల ద్వారా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రతిపాదనను మంత్రి ప్రస్తావించారు. ఇటువంటి వినూత్న కార్యక్రమాల ద్వారా రైతులకు భరోసా కలగడమే కాకుండా, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రస్తావించిన మంత్రి, ప్రతి ఒక్కరూ సహజ సాగు వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఇటువంటి సానుకూల మార్పులు రాష్ట్ర ప్రగతికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వి.నాగప్రమీల రాణి, ప్రకృతి వ్యవసాయ రైతులు, అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి దిశగా మహిళలకు ప్రత్యేక శిక్షణలు

- పుట్టగొడుగుల పెంపకం లాభదాయక స్వయం ఉపాధి మార్గం
- ఎస్‌హెచ్‌జీ మహిళలు అవకాశాలను వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ










**విజయవాడ, మే 9 (వార్తాప్రభ) :** స్వయం సహాయక సంఘాల మహిళలు రైజ్ కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గొల్లపూడిలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో శనివారం స్వయం సహాయక సంఘాల మహిళలకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా పుట్టగొడుగుల పెంపకం. డిజైనింగ్ వస్త్రాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పాల్గొని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. పుట్టగొడుగుల పెంపకం తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం అందించే ఉత్తమ స్వయం ఉపాధి అవకాశమని తెలిపారు. గ్రామీణ మహిళలు ఇంటి వద్ద నుంచే ఈ సాగును చేపట్టి ఆర్థికంగా స్వావలంబన సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆరోగ్యకర ఆహారంపై ప్రజల్లో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో పుట్టగొడుగులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలు సంప్రదాయ ఉపాధి మార్గాలతో పాటు ఆధునిక వ్యవసాయ ఆధారిత ఉపాధి రంగాలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణలు, మార్గదర్శకత్వాన్ని వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా ఆంత్రప్రెన్యూర్ నాగరాజు మహిళలకు పుట్టగొడుగుల పెంపక విధానం, అవసరమైన ముడి పదార్థాలు, నిర్వహణ పద్ధతులు, మార్కెటింగ్ అవకాశాలపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. తక్కువ స్థలంలో కూడా పుట్టగొడుగుల సాగు చేయవచ్చని, దీని ద్వారా నెలకు మంచి ఆదాయం పొందే అవకాశముందని వివరించారు. శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా లలిత్ ప్రింట్ సంస్థకు చెందిన హైమావతి.. డిజైనింగ్ వస్త్రాలపై మహిళలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్..



**కృత్తివెన్ను,మే 9 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం మల్లేశ్వరం( పాచ్చాపురం) గ్రామం సువర్చలాసమేత ఆంజనేయస్వామి ఆలయం నుండి హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శ్రీ సువర్చల ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయ ను కొట్టి ఈ శోభాయాత్రను ప్రారంభించారు. ఆ హనుమంతుని ఆశీస్సులతో పెడన నియోజకవర్గంలోని ప్రజలందరూ రైతులు ఆయు రారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండే విధంగా ఆ హనుమంతుని ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - పెడన ఎంఎల్‌ఏ కృష్ణ ప్రసాద్....



**కృత్తివెన్ను,మే 9 (వార్తాప్రభ) :** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. శనివారం బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేటలోని కృష్ణ ప్రసాద్ స్వగృహం నందు ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులను లబ్ధిదారులకు పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ అందజేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న నియోజకవర్గ వ్యాప్తంగా 43 మందికి 41,61,651/- రూపాయలు రావడం జరిగింది ఈ సందర్భంగా బంటుమిల్లి మండలంలో 12 మందికి 5 96,136/- రూపాయలు అందజేయడమైనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ ఆర్థిక పరిస్థితిని చూసి ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫార్సు చేసి ఆర్థికంగా అండగా నిలబడిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కు బాధితులు తమ కృతజ్ఞతలు తెలిపారు..

# ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణే సరిపోదు: రేవంత్ రెడ్డి

- ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని సవాళ్లు
- పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు అభివృద్ధి చేయాలన్న సీఎం
- నగరాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని మూడు విభాగాలుగా విభజించుకున్నట్లు వెల్లడి



**హైదరాబాద్,మే 9 (వార్తాప్రభ) :** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని అన్నారు. అండర్‌పాస్, సర్ఫేస్ ఎలివేటెడ్ అనే త్రీ లెవల్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. మల్టీ ట్రాన్స్ పోర్ట్ సిస్టంను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామని అన్నారు. ఔటర్ రింగు రోడ్డు క్యూర్ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. ఓఆర్ఆర్ బయట, ఆర్ఆర్ఆర్ లోపల ఉన్న ప్యూర్ ఏరియాను తయారీ రంగంగా, ఆర్ఆర్ఆర్ బయట ఉన్న రేర్ ఏరియాను అగ్రికల్చర్ సెక్టారుగా గుర్తించామని తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని అన్నారు.

# ఈసెట్ రాష్ట్రస్థాయిలో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌కు ర్యాంకుల పంట...

**- 20లోపు 11ర్యాంకులు, 100లోపు 78రాష్ట్ర స్థాయి ర్యాంకులతో మెరిసిన గుడ్లవల్లేరు విద్యార్థులు**



**గుడ్లవల్లేరు,మే 9 (వార్తాప్రభ) :** ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఈసెట్) --2026లో గుడ్లవల్లేరు ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకుల పంట పండించారు. ఈ విషయాన్ని శనివారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ విలేకరులకు తెలిపారు. 20లోపు 11 ర్యాంకులు, 100లోపు 78రాష్ట్ర స్థాయి ర్యాంకులను తమ విద్యార్థులు సాధించారని చెప్పారు. ఈసెట్ -- 2026 అనేది పాలిటెక్నిక్ డిప్లొమా మరియు బి.ఎస్‌సి (గణితం) విద్యార్థులకు ఇంజినీరింగ్ కోర్సుల్లో లాటరల్ ఎంట్రీ ద్వారా బి.టెక్/బి.ఇ రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈ పరీక్షను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహించారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పాల్గొనగా, గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి కళాశాల ప్రతిష్టను మరింత పెంచారని తెలిపారు. ఈసెట్ -- 2026 పరీక్షల్లో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరచి, రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంకులు 20 లోపు 11 (2, 5, 8, 11, 12, 14, 15, 17, 17, 19, 20) ర్యాంకులు మరియు 100 లోపు 78 ర్యాంకులు సాధించి కళాశాలకు గౌరవం తీసుకొచ్చారని పేర్కొన్నారు. ర్యాంకులు సాధించిన వారిలో ఓ లిఖిత రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు, ఎన్. శ్రీకర్ 5వ ర్యాంకు, బి. రామ్‌చందు 8వ ర్యాంకు సాధించి రాష్ట్ర టాప్--10లో నిలవగా, కంప్యూటర్ నుండి 44, ఈ. సి. ఈ 15, మెకానికల్ 9, సివిల్ 5 గురు, ఏ. ఐం .ఎల్ 3 గురు మరియు ఎలక్ట్రికల్ నుండి 02 విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారని చెప్పారు.

**గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌కు గర్వకారణం...** “ఈసెట్ -- 2026లో మా గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులు సాధించిన ఈ అత్యున్నత ర్యాంకులు తమ కళాశాలకు ఎంతో గర్వకారణమని ప్రిన్సిపాల్ రాజశేఖర్ చెప్పారు. రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించడం విద్యార్థుల కషి, అధ్యాపకుల అంకితభావం మరియు తల్లిదండ్రుల సహకారానికి నిదర్శనం అని కొనియాడారు. అదే విధంగా రాష్ట్రస్థాయి 2వ ర్యాంకు సాధించిన ఓ లిఖిత, 5వ ర్యాంకు సాధించిన ఎన్. శ్రీకర్, 8వ ర్యాంకు సాధించిన బి. రామ్‌చందు మరియు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులందరిని హృదయపూర్వకంగా అభినందించారు. తమ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు పోటీ పరీక్షలలో రాణించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తోంది అని భవిష్యత్తులో కూడా మా విద్యార్థులు మరిన్ని ఉన్నత విజయాలు సాధించి కళాశాల ఖ్యాతిని దేశ వ్యాప్తంగా చాటాలని ఆకాంక్షిస్తూ, ఈ విజయానికి కషి చేసిన అధ్యాపక బందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వివిధ విభాగాధిపతులను మరియు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందిచిన అధ్యాపకులను కాలేజీ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సెక్రటరీ -- కరెస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణరావు, కో -- సెక్రటరీ -- కరెస్పాండెంట్ వల్లూరుపల్లి రామకష్ణ మరియు ప్రిన్సిపాల్ రాజశేఖర్, మెంటార్ ఎన్.ఎస్.ఎస్.వి.రామాంజనేయులు అభినందించారు.

# ఈనెల 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

**హైదరాబాద్, మే 9 (వార్తాప్రభ) :** 99 రోజుల ప్రజా పాలన్ ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యా శాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణపై సంబంధిత ఉన్నతాధికారులతో కలసి జిల్లా కలెక్టర్లతో నేడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ ఈ నెల 11 న ఎల్ బి స్టేడియం లో నిర్వహించనున్న విద్యావారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు భారి సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు చొరవతీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు . విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను , రోజువారి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188